ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
మంగళవారం, అక్టోబర్ 14, 2025 | సంపుటి - 20 | సంచిక 34 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# అమల్లోకి గాజా ఒప్పందం

## బందీలను విడిచి పెట్టిన హమాస్

### తొలి విడతలో ఏడుగురిని రెడ్‌క్రాస్‌కు అప్పగింత



న్యూఢిల్లీ : గాజా శాంతి ఒప్పందం ప్రక్రియ మొదలయ్యింది. బందీల విడుదలను ప్రారంభించాయి. ఈ క్రమంలో దాదాపు రెండేళ్లుగా హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారికి సోమవారం విముక్తి లభించింది. తొలి దశలో భాగంగా ఏడుగురు బందీలను రెడ్‌క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఖాన్ యూనిస్ నుంచి వారిని తీసుకుని రెడ్‌క్రాస్ వాహనశ్రేణి ఇజ్రాయెల్‌కు బయల్దేరింది. బందీలు విడుదల వడంతో వారి కుటుంబ సభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. మిగతా బందీలను కూడా హమాస్ విడిచిపెట్టనుంది. 2లో



# సంక్షేమ హాస్టళ్లపై స్పెషల్ ఫోకస్


- సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స
- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు.

హైదరాబాద్ : సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. 2లో

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల

- 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- 22న నామినేషన్ల పరిశీలన
- 24న నామినేషన్ల ఉపసంహరణ గడువు




హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది.

హైదరాబాద్ : అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. 2లో



2

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలు

- ఓటర్లను భయపెడుతున్న అధికార కాంగ్రెస్
- ఎన్నికల సంఘానికి కెటిఆర్ ఫిర్యాదు

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలను కాంగ్రెస్ నేతలు ప్రలోభపెడుతున్నారని, ఓటర్లను భయపెడుతున్నారని ధ్వజమెత్తారు.

# అద్భుతంగా మేడారం అభివృద్ధి

- గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే
- మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష
- 70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య



ములుగు : మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మిగతా 2లో




# లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

- సివిల్ తగాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డిజిపి హెచ్చరిక

న్యూఢిల్లీ : పోలీసులు లంచగొండులుగా మారినా, సివిల్ తగాదాల్లో తలదూర్చిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నా యని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. మిగతా 2లో



## రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

- పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం
- ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని ఆదేశం

న్యూఢిల్లీ : రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. మిగతా 2లో



2

## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ

కుటుంబానికి అండగా ఉంటామని హామీ

న్యూఢిల్లీ : చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# జూబ్లీహిల్ లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

- బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు
- బిజెపికే గెలుపు అవకాశాల ఉన్నాయి
- నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. మిగతా 2లో



# ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి

- భవిష్యత్ తరాలకు ఆదర్శంగా రాజధాని
- రాజధాని రైతుల త్యాగాన్ని మరువలేం
- వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత మాదే
- సిఆర్‌డిఎ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

అమరావతి : దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యద్భుత నగరంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉంటుందో కానీ, మన రాజధాని అమరావతి అంతకుమించి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది కేవలం రాజధాని మాత్రమే కాదని, మనభవిష్యత్ ఆశలకు తార్కాణంగా ఉంటుందన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. భూములు ఇచ్చిన రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. 2లో

# అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

- ఏపని చేయాలన్నా పర్సెంటీజీలు వసూళ్లు
- కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి
- ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి
- పార్టీ కార్యకర్తల భేటీలో హరీష్ రావు



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమీషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమల వుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. 2లో



2

## మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

సిఎం రేవంత్, జర్నలిస్ట్ సంఘాల సంతాపం

# సంక్షేమ హాస్టళ్లపై స్పెషల్ ఫోకస్

మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశర చేశారు.

## అమల్లోకి గాజా ఒప్పందం

ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్ ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. శుక్రవారం నుంచే ఈ ఒప్పందం అమల్లోకి రాగా.. బందీల విడుదల నేడు ప్రారంభమైంది. ఒప్పందం కింద తమ వద్ద ఉన్న 48 మంది బందీలను హమాస్ విడిచిపెట్టనుంది. అయితే, ఇందులో 20 మందే సజీవంగా ఉన్నారు. వీరిని గాజాలోని మూడు ప్రాంతాల్లో హమాస్ విడుదల చేయనుంది. ఇందుకు ప్రతిగా 2వేల మందికి పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. . ఈ విడుదల కార్యక్రమం ముగిసిన తర్వాత ట్రంప్ శాంతి ప్రణాళికలో రెండో దశపై చర్చలు ప్రారంభమవుతాయి. ఇందులో హమాస్ ఆయుధాలను త్యజించడం.. గాజా నుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణ ప్రధాన అంశాలు. ఈ చర్చలకు అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోమవారం ఇజ్రాయెల్, ఈజిప్టులలో పర్యటించనున్నారు. తొలుత ఆయన జెరూసలెంలో ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. బందీల కుటుంబసభ్యులను కలుస్తారు. అక్కడి నుంచి ఈజిప్టు వెళతారు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై దాడి చేసి 1200 మందిని హత్య చేసి, 251 మందిని హమాస్ అపహరించిన సంగతి తెలిసిందే. వారిలో కొంతమందిని గతంలో విడుదల చేసింది. కొందరిని ఇజ్రాయెల్ సైన్యం రక్షించింది. మరికొంతమంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలినవారిని హమాస్ ఇప్పుడు విడిచిపెడుతోంది.

## అద్భుతంగా మేడారం అభివృద్ధి

మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయటానికి ఏముంటుందని అన్నారు. రూ.70 కోట్ల కాంట్రాక్ట్ కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదన్నారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలు

ఈ మేరకు కాంగ్రెస్ పై రాష్ట్ర ఎన్నికల సంఘానికి సోమవారం బీఆర్కే భవన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాలని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆక్షేపించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ అవుతోందని అంటుంటే, జూబ్లీహిల్స్‌లో మాత్రం కాంగ్రెస్ నేతలే ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 20 వేల దొంగ ఓట్లని సృష్టించారని ఫైర్ అయ్యారు. ఆధారాలతో సహా రాష్ట్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశానని తెలిపారు. కొవ్వూరి కార్తీక్ పేరుతో మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని.. దీపక్ శర్మ అనే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. కింది స్థాయి అధికారులు కాంగ్రెస్‌తో కుమ్మక్కై దొంగ ఓట్లను సృష్టించారని మండిపడ్డారు. దొంగ ఓట్ల పైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కైన కింది స్థాయి అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ పక్రియ పూర్తి అయ్యేలోపు 20 వేల దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.




## అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిండని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిండని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిండని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిండని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్ గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిండు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు మాగంటి సునీతమ్మ గెలుపు మాత్రమే కాదని.. తెలంగాణ ప్రజల గెలుపు అని తెలిపారు. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడని.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి చీఫ్ విప్, గాంధీల ఇండ్లు, భూములు హైడ్రాకు ఎందుకు కనబడటం లేదని.. గరీబోళ్ల ఇండ్లే హైడ్రాకు కనబడుతున్నాయా? అంటూ నిలదీశారు. 'హైడ్రా కతం హోనాహే.. కాంగ్రెస్ కో హరానేహే.. హైడ్రా బంద్ హోనాతో .. మాగంటి సునితమ్మకో జితానాహే' అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల ముందుకు బుల్డోజర్ వస్తది.. అది రావొద్దు అంటే సునితమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ముస్లింలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ డిప్యూటీ సీఎం, హోం మినిస్టర్ ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, మహమూద్ అలీ ఇద్దరే మొదట మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. షాదీ ముబారక్ కింద తులం బంగారం అన్నాడని.. తులం జాడ లేదు గానీ కల్యాణ లక్ష్మి చెక్కు ఏడాది దాటినా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్ బందు, బతుకమ్మ చీర బందు, రంజాన్ తోఫా బంద్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ బందు, దళిత బందు బందు, బీసీ బందు బందు, బస్తీ దవాఖాన ఖతం పట్టించారని ఆరోపించారు. హిందు, ముస్లిం అందరం కలిసి హైద్రాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ఇది మాగంటి సునితమ్మ గెలుపు కాదని.. బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపు, తెలంగాణ గెలుపుగా అందరం కలిసి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ కార్యకర్తలు బాగా కలిసి పనిచేస్తున్నారని.. కేటీఆర్, తాను జూబ్లిహిల్స్‌ను ఆనుకొని ఉన్నామన్నారు. సునితమ్మకు కుడి, ఎడమ చెయ్యిగా ఉంటామని చెప్పారు. కార్యకర్తలకు ఆపద వస్తే, మెసేజ్ చేస్తే చాలు నేను, తలసాని, కేటీఆర్ ముందుంటామని స్పష్టం చేశారు. ఉద్యమాలు, పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని.. భయపడాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ జూబ్లీహిల్స్ గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌ను దించి.. మనం కూడా కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. తమ్ముడు విష్ణువర్ధన్ రెడ్డి సునితమ్మకు తమ్ముడిగా ఎంతో కృషి చేస్తున్నారని.. ఎక్కడ చూసినా కేసీఆర్ కు ఓటు వేస్తాం అని అంటున్నారని.. పెద్ద మెజారిటీతో సునీతమ్మను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

## మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత



హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి (83) కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. సోమవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. 1982లో కాంగ్రెస్ తరఫున ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగానూ లక్ష్మారెడ్డి పనిచేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నగరంలోని మహా ప్రస్థానంలో మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబసభ్యులు తెలిపారు. ఈయన కాంగ్రెస్ లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీసీసీ ప్రతినిధి, గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్‌తో పాటు పలు కీలక బాధ్యతలను లక్ష్మారెడ్డి నిర్వర్తించారు. 1999, 2014లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. జర్నలిజం పట్ల మక్కువతో లక్ష్మారెడ్డి 1980లో స్థానిక వార్తా సంస్థ ఎన్ఎస్ఎస్ మొదలుపెట్టారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా పనిచేసిన కొండా వెంకట రంగారెడ్డి మనవడు లక్ష్మారెడ్డి కావడం గమనార్హం. ఆయన మరణ వార్త తెలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాజకీయ నేతలు సంతాపం ప్రకటించారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మా రెడ్డి మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ వార్తా ఏజెన్సీ స్థాపకుడిగా, ఎమ్మెల్యేగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ గా ఆయన సేవలందించారని కొనియాడారు. లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు సీఎం సానుభూతి తెలియజేశారు. లక్ష్మారెడ్డి మృతిపట్ల ప్రెస్ అకడామ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అమర్, ఆర్ఎన్ఎ న్యూస్ ఏజెన్సీ ఎడిటర్ రఘు అవ్వారు, జర్నలిస్ట్ సంఘాల నేతలు నరేందర్ రెడ్డి, విరాహత్ అలీ తదితరులు సంతాపం ప్రకటించారు.

## జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు .అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళ్లు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు. చివరికి వాళ్లు పార్టీ మారక తప్పదని.. పార్లమెంట్ ఎన్నికలలో మరో పార్టీ నుండి బి ఫార్మ్ తీసుకుని పోటీ చేసే పరిస్థితి వస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలుస్తుందనే నమ్మకం మాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల

అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

## లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చిచెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రత పోలీసు ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పు కొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి. కేసుల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ



ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో భట్టి ఫోన్‌లో మాట్లాడించారు. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భండి భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## జూబ్లీహిల్స్‌లో 200 నామినేషన్లు వేస్తున్నాం

### తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రకటన

హైదరాబాద్,అక్టోబర్13 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం జిల్లాల వారీగా 200 మంది మాలలు నామినేషన్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. రాష్ట్రంలో ఆరు నెలలుగా జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఎస్సీల్లోని 58 కులాలకు తీరని అన్యాయం జరిగిందని పేర్కొంది. కాంగ్రెస్‌ను ఓడించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జేఏసీ ఛైర్మన్ మందాల భాస్కర్, అధ్యక్షుడు చెరుకు రాంచందర్ పేర్కొన్నారు. సోమవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. 'ఎంపెరికల్ డేటా తీసుకుని, అన్ని వర్గాలతో చర్చించి వర్గీకరణ చేస్తామన్నారు. అవేవీ చేయకుండానే వర్గీకరణ చేసి 58 కులాల గొంతు కోశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం అని జేఏసీ నేతలు తెలిపారు.

# ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి

అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితిలో విభజన జరిగింది. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఇక్కడి రైతులు కూడా బాగుపడతారని హామీ ఇస్తున్నానని అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని.. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు. రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు. 30, 40 లక్షల ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది ఇక్కడ పారుతోందని, ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను, రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్‌డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో ఆదాయం సృష్టిస్తుందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు 70శాతం ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశాఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# న్యాయ వ్యవహారాల్లోనూ సాంకేతికత

**అందిపుచ్చుకుని ముందుకు సాగాలి**

**లాఫెస్ట్ కార్యాక్రమం ప్రారంభించిన మంత్రి వివేక్**



హైదరాబాద్,అక్టోబర్13 : న్యాయరంగంలో సాంకేతికత విపరీతంగా పెరిగిందని.. ఇప్పుడు టెక్నాలజీ వాడి న్యాయపరమైన పత్రాలు రాయొచ్చు, అనాలిసిస్ చేయొచ్చని మంత్రి వివేక్ అన్నారు. టెక్నాలజీ తో పాటు హ్యూమానిటీ ఉండాలని.. ఎందుకంటే హ్యూమానిటీ లేకపోతే దీర్ఘకాలం ఏ రంగంలో నిలబడలేమని అన్నారు. బాగ్ లింగంపల్లిలోని అంబేద్కర్ లా కాలేజీలో విద్వత 2025 లా ఫెస్ట్ కి ముఖ్య అతిధిగా మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. అక్టోబర్ 13 నుంచి 16వ తేదీ వరకు జరగనున్న లా ఫెస్టివల్‌ను మంత్రి వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 1990లలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు 2020లలో పూర్తిగా మారిపోయాయని... న్యాయరంగంలో కూడా న్యాయమూర్తుల దృక్పథం, న్యాయవాదుల వైఖరి మారుతోందని అన్నారు. మనం కూడా వాటికి అనుగుణంగా మారాలని అన్నారు. నేను స్వయంగా ఒక ఇండస్ట్రియలిస్ట్ ని.. 5 లక్షల పెట్టుబడితో ప్రారంభించి, 2 వేల కోట్ల వ్యాపారం వరకు తీసుకువచ్చానని అన్నారు. ఇది సాధ్యమైంది కేవలం కష్టపడి, నిజాయితీగా పనిచేయడం వల్లే అని అన్నారు మంత్రి వివేక్. నేను మెడిసిన్ డాక్టర్, ఇండస్ట్రీ గురించి ఏమీ తెలియదు.. అయినా కానీ కామన్ సెన్స్, కష్టపడి పనిచేయాలనే ఆసక్తి వల్లే సాధించ గలిగానని అన్నారు.. ఏ రంగంలోనైనా విజయం కావాలంటే కష్టపడాలని, నిజాయితీగా ఉండాలని, మనుషుల సమస్యలు అర్థం చేసుకోవాలని అన్నారు. అంబేద్కర్ కళాశాల ఈ సారి దేశవ్యాప్తంగా విద్యార్థులను ఆహ్వానిస్తూ ఇలాంటి ఉత్సవం నిర్వహించడం గొప్ప విషయమని... కాకా కేవలం 10వ తరగతి చదివినవారు అయినా, పేదలకు విద్య అందించాలి, అవకాశాలు కల్పించాలి అన్న దృక్పథంతో ఉన్నారని అన్నారు. ఆ దృష్టిని ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత అని అన్నారు మంత్రి వివేక్.ఈ కళాశాల 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ఒక గొప్ప ఆలోచన అని... ఇది పోటీని, కృషిని పెంచుతుందని అన్నారు మంత్రి వివేక్. మా కుటుంబం కార్మిక ఉద్యమం నేపథ్యంతో ఉందని... నేను కార్మిక శాఖ మంత్రిగా కొత్త చట్టాలపై పనిచేశానని... ముఖ్యంగా గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ ఉండేలా ఒక చట్టం రాబోతోందని అన్నారు. అలాగే పదేళ్లుగా పెరగని కనీస వేతనాల వ్యవస్థను సరిచేయడం కూడా జరుగుతోందని అన్నారు.

# బెంగాల్ తరహాలో జార్ఖండ్‌లో ఘటన

**రాంచిలో 14 ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్**

**ఐదుగురు దుండగులను అరెస్ట్ చేసిన పోలీసులు**

రాంచి,అక్టోబర్13 : అమ్మాయిలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఆడవారిపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. బెంగాల్ మెడికోపై అత్యాచార ఘటన మరవక ముందే జార్ఖండ్‌లో ఓ ఘటన కలచివేసింది. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా.. కామాంధుల్లో మార్పు రావడం లేదు. పశ్చిమ బెంగాల్ లో ఓ వైద్య విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ ఘటన మరువక ముందే తాజాగా జార్ఖండ్ లో అదే తరహా ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జార్ఖండ్ రాజధాని రాంచీలోని రతు ప్రాంతంలో 14 ఏళ్ల బాలిక తన కుటుంబంతో నివాసం ఉంటుంది. అయితే ఆదివారం ఆ బాలికపై కామాంధులు కాటేశారు. రాత్రి సమయంలో 9 మంది వ్యక్తులు ఆ బాలికపై అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేశారు. సోమవారం పలు ప్రాంతాల్లో పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. బాలికకు వైద్య పరీక్షలు కూడా నిర్వహించామని పోలీస్ సూపరింటెండెంట్ ప్రవీణ్ పుష్కర్ తెలిపారు. మిగిలిన నలుగురు నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. అలానే నిందితులపై పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశామని రతు పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి అధికారి రాం నారాయణ్ సింగ్ తెలిపారు.

# లాలూ కుటుంబానికి ఢిల్లీకోర్టు షాక్

## రైల్వే కాంట్రాక్ట్ కేసులో అభియోగాలు నమోదు

న్యూఢిల్లీ,అక్టోబర్13 : బిహార్ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి అనూహ్య షాక్ తగిలింది. అవినీతి కేసులో లాలూతో పాటు ఆయన సతీమణి రబ్రీదేవీ, కుమారుడు తేజస్వీ యాదవ్‌పై సోమవారం దిల్లీ కోర్టు అభియోగాలు మోపింది. ఈ కేసులో వారు విచారణను ఎదుర్కోనున్నారు. వచ్చే నెల బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్డీయే, లాలూ పార్టీ ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారం కోసం హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ఈ సమయంలో అవినీతి కేసులో కోర్టు ఆదేశాలు లాలూ కుటుంబానికి షాక్ అనే చెప్పొచ్చు. ప్రత్యర్థులు తమ ప్రచారంలో ఈ కేసును ఎత్తి చూపే అవకాశం ఏర్పడింది. బిహార్‌లో అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి.లాలూ ప్రసాద్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులు కేటాయించడంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. మోసం, కుట్ర, అవినీతి నిరోధక చట్టం కింద రౌజ్ అవెన్యూ కోర్టు లాలూ కుటుంబంపై అభియోగాలు నమోదుచేసింది. రైల్వే మంత్రిగా తన పదవిని దుర్వినియోగం చేశారని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. తాము ఏ తప్పూ చేయలేదని లాలూ, తేజస్వి కోర్టుకు వెల్లడించగా.. అసలు ఇది తప్పుడు కేసు అని రబ్రీ దేవీ పేర్కొన్నారు. 2004-2009లో లాలూ రైల్వే మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టుల కేటాయింపులో అవినీతి జరిగిందనేది ఆరోపణ. ఆ కాంట్రాక్టులను సుజాత హోటల్‌కు అప్పగించారు. ఆ ఒప్పందానికి బదులుగా లాలూ యాదవ్ ఒక బినామీ కంపెనీ ద్వారా ఖరీదైన ప్రాంతంలో మూడు ఎకరాల భూమిని పొందారని సీబీఐ పేర్కొంది. ఈ వ్యవహారంలో 2017లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నిందితులపై అభియోగాలు మోపేందుకు తగిన సమాచారం ఉందని కోర్టుకు వెల్లడించింది. ఆ వాదనను లాలూ న్యాయవాది తోసిపుచ్చారు.

# కోట వినుత వీడియోలపై విచారణ జరపాలి

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ డిమాండ్**

శ్రీకాళహస్తి,అక్టోబర్13 : సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన తన పైన కుట్ర జరుగుతోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. మా కుటుంబం 45 ఏళ్లుగా శ్రీకాళహస్తి ప్రజలకు సేవలందిస్తోంది. 2019 ఎన్నికల్లో నాకు 71 వేలకుపైగా ఓట్లు వచ్చాయి. వైకాపా హవాలో అందరితో పాటు నేను కూడా ఓడిపోయాను. 2024లో కూటమి ప్రభుత్వం తరపున నాకు టికెట్ ఇచ్చారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఆశీస్సుల వల్ల మంచి మెజార్టీతో గెలిచా. కోట వినుత దంపతులు డ్రైవర్ రాయుడును హత్య చేశారని తెలిసింది. ఘటన గురించి సీసీ ఫుటేజీలు వచ్చాయి. చెన్నై పోలీస్ కమిషనర్ కూడా వివరించారు‘ అని బొజ్జల పేర్కొన్నారు. అయితే శ్రీకాళహస్తి జనసేన ఇన్‌ఛార్జి కోట వినుత, ఆమె భర్త చంద్రబాబు ప్రైవేటుగా ఉన్న వీడియోలు పంపితే తనకు బొజ్జల సుధీర్‌రెడ్డి రూ.30 లక్షలు ఇస్తానని చెప్పారంటూ వినుత డ్రైవర్ రాయుడు గతంలో విడుదల చేసిన ఓ సెల్ఫీ వీడియో చర్చనీయాంశమైన నేపథ్యంలో ఆ వీడియోపై విచారణ జరిపించాలన్నారు. బెయిల్‌పై ఉన్న వినుత వీడియోలు విడుదల చేయడమేంటని ప్రశ్నించారు. డ్రైవర్ రాయుడు హత్య కేసుతో తమకెలాంటి సంబంధం లేదని శ్రీకాళహస్తి జనసేన మాజీ ఇన్‌ఛార్జ్ కోట వినుత వీడియో విడుదల చేసిన తరుణంలో బొజ్జల సుధీర్‌రెడ్డి స్పందించారు.

# మెడికోపై అత్యాచార ఘటన

**సిఎం మమత వ్యాఖ్యలపై మండిపాటు**

**ఒడిషా మహిళా కమిషన్ ఆగ్రహం**

భువనేశ్వర్,అక్టోబర్13 : ఒడిషా వైద్యవిద్యార్థినిపై బెంగాల్లో అత్యాచార ఘటనపై సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై మహిళలు, మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఒడిశాకు చెందిన వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఆ బాధ ఆమెకు ఏం అర్థమవుతోందని ఒడిశాకు చెందిన మహిళా నేతలు మండిపడ్డారు.మహిళల భద్రతకు భరోసా ఇవ్వకుండా.. రాత్రి బయటకు వెళ్లొద్దంటూ మమత చేసిన వ్యాఖ్యలు సరికాదని ఒడిశా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శోవ్నా మోహంతీ విమర్శించారు. దీదీగా పేరుపొందిన ఒక మహిళా నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం షాక్‌కు గురిచేసిందన్నారు. బెంగాల్ లోని మహిళలకు ఇది అవమానం అని ఒడిశా డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా తీవ్రంగా స్పందించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకుండా.. లింగ ఆధారిత అసమానత్వాన్ని తీసుకువస్తూ, బాలికల హక్కులు ప్రశ్నించడం ఏమాత్రం సరికాదన్నారు. ఆ విద్యార్థినిపై ఎలాంటి కనికరం లేకపోతే.. ఆ విషయాన్ని ఒడిశా ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియ జేయండని అసహనం వ్యక్తంచేశారు. బాధితురాలు ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదువుతోంది. అర్ధరాత్రి 12.30కి అమ్మాయి బయటకు ఎలా వచ్చింది? నాకు తెలిసినంతవరకు ఈ ఘటన అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఆ సమయంలో ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. తీవ్ర దిగ్భ్రాంతి కలిగించే ఘటన. ఇటువంటి వాటిని తమ ప్రభుత్వం సహించదు. దోషులను కఠినంగా శిక్షిస్తాం అని మమత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆమె బయటకు వెళ్లింది రాత్రి ఎనిమిది గంటలకు అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఒడిశా లోని బాలేశ్వర్ జిల్లాకు చెందిన యువతి(23) పశ్చిమబెంగాల్ దుర్గాపూర్‌లోని ఓ ప్రైవేటు వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె ఫ్రెండ్‌తో కలిసి బయటకు వెళ్లగా, పలువురు దుండగులు వారిని వెంబడించారు. ఆ ఫ్రెండ్‌ను తరిమేసి.. ఆ విద్యార్థినిని సమీప అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తాజాగా నాలుగో నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. దీనిపై బెంగాల్లోనూ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. గతంలోనూ ఓ మెడికోపై అత్ఆచారం చేసి హతమార్చారు.

# జూబ్లీహిల్స్‌లో మొదలైన నామినేషన్ల సందడి

**తొలిరోజు పదిమంది నామినేషన్లు దాఖలు**

హైదరాబాద్,అక్టోబర్13 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక సందడి మొదలైంది. సోమవారం నామినేషన్లకు తొలిరోజు కావడంతో ఔత్సాహిక అభ్యర్థులు నామినేషన్లు వేశారు. తొలిరోజు నామినేషన్ల పక్రియ పూర్తయ్యింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ వేసిన వారిలో ఇద్దరు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉండగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. తెలంగాణా పునర్నిర్మాణ సమితి తరపున పూస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయగా.. నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. షెడ్యూల్ ప్రకారం టర్నింగ్ అధికారి సోమవారం నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. షేక్ పేట్ ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ల స్వీకరణ పక్రియ కూడా ప్రారంభం అయ్యింది. అక్టోబర్ 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 22వ తేదీన దాఖలైన నామినేషన్ పరిశీలన ఉంటుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయిన రోజు సోమవారం ఫస్ట్ నామినేషన్ దాఖలు అయ్యింది. సిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి రెండు సెట్ల నామినేషన్ పత్రాల దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాడు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు సిలివేరు శ్రీకాంత్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్. బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరు అనేది ఇంకా ఫైనల్ కాలేదు. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గోపీనాథ్ భార్య సునీత బరిలోకి దిగుతున్నారు.

# అడవిలో సగంకాలిన మహిళ మృతదేహం

నాగర్‌కర్నూల్ : జిల్లాలోని పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామం సమీపంలోని అటవీప్రాంతంలో సగం కాలిన ఒక మహిళ మృతదేహం గుర్తించారు. అడవిలో దుర్వాసన వస్తోందని గుర్తించిన గ్రామస్థులు దగ్గరగా వెళ్లి చూసే సరికి ఈ దృశ్యం కనబడింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించగా, పెంట్లవెల్లి పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహం తీవ్రంగా కాలిపోవడంతో మహిళ ఎవరో గుర్తించడం సాధ్యంకాలేదు. శరీరం పక్కన ఎలాంటి వస్తువులు లభించకపోవడంతో పోలీసులు మృతురాలి గుర్తింపు కోసం సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారాన్ని పంపించారు. అలాగే మిస్సింగ్ కేసుల రికార్డులను కూడా పరిశీలిస్తున్నారు. మహిళ హత్యకు గురై ఉంటుందా, లేక ఆత్మహత్య చేసుకుందా అనే కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఫోరెన్సిక్ బృందం పరిశీలించి ఆధారాలను సేకరిస్తోంది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.

# జైళ్లశాఖ పనితీరు అద్భుతం

**ఖైదీలకు బీమా..కుటుంబ సభ్యులకు రుణాలు**

**ఖైదీల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లల్లో చదువులు**

**చర్లపల్లి జైలును సందర్శించిన కేంద్రమంత్రి**

**డిజి సౌమ్యా మిశ్రాను అభినదించిన మంత్రి బండి సంజయ్**

హైదరాబాద్,అక్టోబర్13 : ఖైదీల సంక్షేమంలో చర్లపల్లి జైలులో చేపడుతున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఖైదీలకు బీమా సౌకర్యం కల్పించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులకు వడ్డీలేకుండా రుణ సదుపాయం కల్పించడం అభిందనీయమన్నారు. మహిళా ఖైదీల పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదవిస్తూ ఫీజులను కూడా జైళ్ల శాఖ చెల్లించడం గొప్ప విషయమన్నారు. ఈ విషయంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా విజన్ ను అభినందించకుండా ఉండలేమన్నారు. కస్టడీ-కేర్-కరక్షన్ కు సౌమ్య మిశ్రా నిజమైన ఆచరణ రూపమిస్తున్నారని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం చర్లపల్లి జైలును సందర్శించారు. జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రాతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. చర్లపల్లి జైలులో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఖైదీల కోసం ఏర్పాటు చేసిన ఇండస్ట్రీలను, వారు తయారు చేస్తున్నఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు. గోశాలను సందర్శించారు. గోవులకు స్వయంగా తన చేతితో మేత తిన్పించారు. ఒక లేగ ఆవుకు 'క్రిష్ణ' అంటూ నామకరణం చేశారు. జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్, బంతి పూలవనాన్ని సందర్శించారు. తేనె టీగలతో తేనె ఏ విధంగా పడుతున్నారనే విషయాన్ని స్వయంగా తిలకించారు. అనంతరం ఖైదీల కోసం జైళ్ల శాఖ చేపట్టిన సంస్కరణలను కేంద్ర మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఖైదీల సంక్షేమం, చర్లపల్లి జైలు అభివృద్ధి విషయంలో జైళ్ల శాఖ డీజి విజన్ అద్భుతమని కేంద్ర మంత్రి కొనియాడారు. ఇతర రాష్ట్రాల జైళ్ల శాఖలు సైతం చర్లపల్లి జైలును సందర్శించి సంస్కరణలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఖైదీలు తయారు చేస్తున్న ఉత్పత్తులు నాణ్యమైనవిగా ఉన్నందున హైదరాబాద్ లో 'ప్రత్యేకంగా మేళా' నిర్వహించి ఆయా ఉత్పత్తులు ప్రజలకు అందించాలని సూచించారు. జైళ్ల శాఖకు కేంద్రం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, చర్లపల్లి జైలు సూపరింటెండ్ శివకుమార్ గౌడ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.25 ఏళ్ల క్రితం చర్లపల్లి జైలును నిర్మించారని నాటి నుండి నేటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చర్లపల్లి జైలు అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.11.60 కోట్లు మంజూరు చేయగా, రూ. 11.30 కోట్లు ఖర్చు చేసి వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. సౌమ్య మిశ్రా జైళ్ల శాఖ డీజీగా బాధ్యతలు చేపట్టిన తరువాత విప్లవాత్మకంగా సంస్కరణలు చేపట్టారన్నారు. ఖైదీల కుటుంబ సభ్యులకు వీడియో లింక్ ద్వారా తాము ఉన్న ప్రాంతాల నుండే మాట్లాడే (ములాఖత్) అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ఖైదీలకు బీమా సౌకర్యాన్ని వర్తింపజేసినట్లు పేర్కొన్నారు. ఖైదీలు చదువుకునేందుకు విస్తృత అవకాశాలు కల్పించడంతోపాటు చదవు పూర్తయ్యాక డిగ్రీలు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఖైదీల ఆరోగ్యంపైనే ప్రత్యేక ద్రుష్టి సారించామని, నిష్ణాతులైన డాక్టర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు సగటున 150 మంది వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని, ప్రతి రోగికి ప్రత్యేక హెల్త్ ప్రొ÷ల్ ను రూపొందించినట్లు వివరించారు. ఖైదీలకు ప్రతిరోజు యోగా, ధ్యానం, పీఈటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖైదీలకు స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివిధ రంగాల్లో ప్రత్యేకంగా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు విడుదలైన తరువాత పెట్రోలు బంకుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నెలా రూ.18 వేల చొప్పున కనీస వేతనాలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. అట్లాగే జైళ్ల శాఖ సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం, క్రీడా విషయాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. క్రీడా పోటీల్లో తెలంగాణ జైళ్ల శాఖ అధికారులు అగ్రగామిగా నిలుస్తున్నారని తెలిపారు.


# యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

**పార్లమెంటులో ప్రసంగం..స్వాగగించిన ఎంపిలు**

**ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు**

**అమెరికా అండ ఎల్లవేళలా ఉంటుందని హామీ**

టెల్అవీవ్,అక్టోబర్13 : హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా అక్టోబర్ 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా



గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ సమయంలో ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

# ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వ పథకాలు, ... బ్యాంకు రుణాలు

## ◆ రామగుండం నగర పాలక కమిషనర్ జె. అరుణ శ్రీ



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** స్వశక్తి సంఘాలకు, వీధి వ్యాపారులకు ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు బ్యాంకు అధికారులు సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పట్టణ స్థాయి బ్యాంకు అధికారుల కమిటీ ( టి ఎల్ బి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీనియారిటీ ప్రాతిపదికన స్వశక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ, వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి రుణాలను మొదటి, రెండవ, మూడవ విడతలు సకాలంలో మంజూరు చేయాలని కోరారు. లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడంతో పాటు ఋణ ప్రక్రియ పూర్తి చేయడానికి అనుకూలంగా ఉండడానికై బ్యాంకులో లబ్దిదారుల డాక్యుమెంట్లు కూడా సకాలంలో సమర్పించాలని అన్నారు. రుణాలను రికవరీ చేయడంలో బ్యాంకు అధికారులకు సి ఓ లు, ఆర్ పి లు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం విధించిన లక్ష్యం ప్రకారం రుణాల మజూరుకు బ్యాంకు అధికారులు సహకరించాలని కోరారు. ఎస్ హెచ్ జి లు / ఎస్ ఎల్ ఎఫ్ లు చురుగ్గా పని చేసేలా చూడాలని అన్నారు. తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడేందుకు వ్యాపార యూనిట్లు స్థాపించుకునే దిశగా స్వశక్తి మహిళలను చైతన్య పరచాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత ఉన్న ప్రతి స్వశక్తి సంఘానికి , వీధి వ్యాపారికి బ్యాంకర్లు రుణం ఇవ్వాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేష్ అన్నారు. స్వశక్తి సంఘ సభ్యులు బ్యాంకు రుణం పొందడంలో ఇబ్బందులు ఎదురయితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, మెప్మా టి ఎం సి మౌనిక, బ్యాంకు అధికారులు శ్రావణ్ కుమార్, ఎన్. కిషన్ రెడ్డి, నిషాని ఝా, విష్ణు కుమార్, డి. వెంకటి, యేగోశీకర్, నరేష్, ఎం ఎస్ రాజ్, లవ్ కుమార్, స్వాతి, జి, భీమేష్, సి ఓ లు ఊర్మిళ, ప్రియ దర్శిని, శమంత, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉత్తమ క్లబ్‌గా గుర్తింపు




**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** సేవా కార్యక్రమాల నిర్వహణలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొర్రూరు లయన్స్ క్లబ్ మేటి క్లబ్ గా నిలిచింది. ఉమ్మడి జిల్లాలోని 77 క్లబ్ లలో ఉత్తమ పనితీరు కనబరిచిన క్లబ్ గా తొర్రూరు లయన్స్ క్లబ్ నిలిచింది. తాజాగా హనుమకొండలో లయన్స్ క్లబ్ త్రైమాసిక పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన తొర్రూరు లయన్స్ క్లబ్ ఫస్ట్ బెస్ట్ టాప్ ఫర్ఫార్మెన్స్ పురస్కారం అందుకుంది. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్ణం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మూడు మాసాల్లో 300 పైచిలుకు సేవలు అందించినందుకు గాను తొర్రూరు క్లబ్ కు ఈ పురస్కారం దక్కింది. ఎల్సీఐఎఫ్ ఏరియా ప్రతినిధి దీపక్ భట్టాచార్య, జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఉప గవర్నర్లు నరహరి సుధాకర్ రెడ్డి,పుట్ట హరికిషన్ రెడ్డి, మాజీ గవర్నర్లు కుందూరు రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు ల సమక్షంలో డాక్టర్ రామ నర్సయ్య పురస్కారాన్ని అందుకున్నారు. సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, అవసరార్థులకు సేవలు అందించడంలో క్లబ్ ఎప్పుడూ ముందు ఉంటుందని జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య తెలిపారు. డాక్టర్ రామ నర్సయ్య ఉత్తమ నాయకునిగా వ్యవహరిస్తూ తొర్రూరు లయన్స్ క్లబ్ ను ఉత్తమంగా నిలిపారని, సేవల వేగం పెంచారని కొనియాడారు. పిజిడి, ఆర్ సి,జెడ్ సిలు డాక్టర్ రామ నర్సయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్యాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్, జిల్లా ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న,డాక్టర్ శారద, రీజియన్ చైర్మన్ దామెర సరేష్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు వేణుగోపాల్, క్లబ్ సెక్రటరీ మూడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, క్లబ్ ఫాస్ట్ సెక్రెటరీ తమ్మీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదివితే విజయం వరిస్తుంది

## ◆ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి ◆ ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ ఓరియంటేషన్ డే




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో సోమవారం ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ వైపు అడుగేయడం శు భసూచికమని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకోవడం ఒక తెలివైన నిర్ణయమని అన్నారు. ట్రినిటీ కళాశాల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడం కొరకు ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ గత 40 సంవత్సరాలుగా మారుమూల ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు సేవలందిస్తూ ఎందరో మంది విద్యార్థుల జీవితాలను స్థిర పడే విధంగా చేస్తుందని, విద్యార్థులు మొదటి రోజు నుండే ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను నేర్చుకుంటూ క్రమశిక్షణతో చదివి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఇప్పుడున్న తరుణంలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క చదువు పట్ల ఎప్పటికప్పుడు గమనిస్తూ విద్యార్థులను సక్రమమైన మార్గంలో ఉంచేట్టు తల్లిదండ్రులు కృషి చేయాలని తమ యొక్క కళాశాల లో 15 సంవత్సరాల పైగా అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యార్థులకు బోధన అందిస్తూ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా కార్యక్రమాల రూపొందిస్తూ ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించే విధంగా సెమినార్స్, ఇండస్ట్రియల్ విజిట్స్, క్యాంపస్ ప్లేస్మెంట్స్ కాన్ఫెన్సెస్ ఇలాంటివి విద్యార్థులు అందిస్తామని అన్నారు. తమ కళాశాల పై నమ్మకం ఉంచి ఈ యొక్క కళాశాలలో సీట్ పొందిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి , డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్, ఏవో సురేష్, రాజిరెడ్డి, చొప్పరి వంశీ,ఎంబీఏ విభగదిపతి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ రామ్మోహన్ రెడ్డి మరియు సీనియర్ ఆధ్యాపకులు పర్ష రమేష్, శ్రీలత, సాయి శ్రావణి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### - జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న జడ్పి కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని, నిర్దేశిత గడువు ఆరు నెలల లోగా నిర్మాణ పనులు పూర్తి కావాలని అన్నారు. జెడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ నరేందర్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, తహసీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే లబ్ధి పొందండి

### - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**ఇల్లంతకుంట, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్, చిక్కుడువానిపల్లి,అనంతారం,ముస్కానిపేట,గాలిపెల్లి, పొత్తూరు గ్రామాల్లో ఐకేపీ,సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. వర్షాల సాకుతో పొలాల వద్దే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వ మద్దతు ధరను కొనుగోలు కేంద్రాల ద్వారానే లబ్ధి పొందాలని ఎమ్మెల్యే రైతులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్,నాయకులు రాజేశం, వీరేశం, రజనీకాంత్, కె.రాంప్రసాద్, వెంకటరెడ్డి,పసుల వెంకటి, అంతగిరి, తీగల పుష్పలత, జ్యోతి, సురేందర్ రెడ్డి, మామిడి రాజు, గొడుగు హరికుమార్, సంజీవ్, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**ముత్తారం.అక్టోబర్.13.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల మల్లయ్య-సునీత కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. మల్లయ్య కుమారుడు అజయ్ మరణించగా మంత్రి పర్యవేక్షణలో పోస్టుమార్టం చేపించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,మండల మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా,లక్కం ప్రభాకర్,తదితరులు ఉన్నారు.

# ప్రకృతి విపత్తులపై అవగాహన అవసరం




**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ప్రకృతి విపత్తులపై అందరికీ అవగాహన అవసరమని మేరా యువ భారత్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ బానోతు వీరన్న నాయక్ తెలిపారు. మేరా యువ భారత్, సన్ రైజర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రపంచ విపత్తు కుదింపు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రకృతి విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీరన్న నాయక్ మాట్లాడుతూ.... కాలానుగుణంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నప్పటికీ వాటి తీవ్రతను తగ్గించడంలో భారత్ అనుకూల చర్యలు చేపడుతుందన్నారు. విపత్తుల కారణంగా ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరుగుతుందని, అలాంటి సమయంలో అందరూ ఆపన్నులకు అండగా నిలవాలని కోరారు. విపత్తుల ప్రభావాన్ని నివారించడానికి, వాటి నుంచి కోలుకునేలా చేపట్టే చర్యల్లో యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని, నష్టపోయిన వారిని ఆదుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాటోతు రమేష్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్ భూక్య శ్రీనివాస్, మచ్చ సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం....

## దుమ్ము లేత్తంది - దమ్మొదులుతంది





**మానకొండూర్, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్ల వద్ద కరీంనగర్ - వరంగల్ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలంటూ రైతులు మండిపడుతున్నారు. నిర్మాణం జరుగుతున్నపుడు దారిపై నీళ్ళు చల్లకపోవడంతో లారీలు, బస్సులు తదితర వాహనాలు వెళ్ళే సమయంలో అధికంగా దుమ్ము లేచి పంటపోలాలపై పడి తీవ్రంగా నష్టపోతున్నామని, కనీసం పొలాల వద్ద నిల్చోవడానికి కూడా వీలు లేకుండా దుమ్ము దూళితో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులకు గురై అనారోగ్యాలపాలౌతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. గ్రామానికి చెందిన సుదగోని వీరాస్వామి పెట్రోల్ బంక్ సమీపంలో రహదారిని ఆనుకుని తనకున్న 3ఎకరాల్లో వరినాటు వేయగా రహదారిపై వచ్చిపోయే వాహనాల దుమ్ముతో నిండి వరిగొలుసు రంగు మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలంలో నిలబడి మందు చల్లుదామన్నా దుమ్ముతో ఇబ్బందవుతుందని రహదారి నిర్మాణంలో దుమ్ము పైకి లేవకుండా నీళ్ళు చల్లించాలన్న ఆలోచన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాంట్రాక్టర్ పనులు నిర్వహిస్తున్నాడని ఆరోపిస్తూ జిల్లా అధికారులు తక్షణమే స్పందించి సదరు రహదారి కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకుని తమ ఇబ్బందులు తొలగించాలని భాదిత రైతులు వేడుకుంటున్నారు.

# డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని ప్రజావాణిలో వినతి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో తనకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరుతూ తొర్రూర్ విలేకరి పెందోట కిషన్ రావు సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాలో విలేకరి వృత్తి లో కొనసాగుతూ అక్రిడేటేషన్ కార్డు కలిగి ఉన్నప్పటికీ నాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించకపోవడం బాధాకరం అని అన్నారు. తొర్రూర్ పట్టణం లోని స్థానిక అన్నారం రోడ్డులోని సర్వేనెంబర్ 117 లో బిలో పావర్టీ కింద 56 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు జర్నలిస్టులకు మంజూరు చేయగా అందులో 49 మందికే ఇల్లు కేటాయించడం జరిగింది. మిగిలిన ఏడు ఇళ్లలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని, నిరుపేద కుటుంబానికి చెందిన తనకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించి ఆదుకోవాలన్నారు. పలుమార్లు కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో వినతి పత్రాలు అందజేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

◆ ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనులకు ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాత వచ్చే మార్పును ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం అభివృద్ధి పనులు ఆర్థిక సంవత్సరం ముగిసే



లోపు పూర్తయ్యేలా చూడాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించి ఎంబి రికార్డింగ్స్ నమోదు చేసి వెల్లుల్లి సమర్పించాలని అన్నారు.పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో మంజూరైన వివిధ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

◆ ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వేములవాడ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన బండి వెంకటమ్మ ధర్మారం మండలం పత్తిపాక రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 785, 786, మల్లాపూర్ గ్రామం లోని సర్వే నెంబర్ 132 లో గల తమ భూమి ఆక్రమణకు గురైందని, రికార్డులను పరిశీలించి ఆ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి రాయమల్లు సర్వేనెంబర్ 314 లో ఉన్న ఎకరం ఎనిమిది గంటల భూమి తన కుమారునికి పట్టా చేశానని, వృద్ధాప్యంలో తనకు తిండి పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆ భూమి తిరిగి తన పేరు మీద పట్టా చేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన రాజేశ్వరి తమకు భూమి లేదని, ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు



కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన బి.లావణ్య తనకు కల్వచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, తనకు భూమి రత్నాపూర్ గ్రామంలో ఉందని అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ,కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తిచేయండి

◆ ఓసిపి-టు ఉపరితల గని పురోగతి పనులు త్వరగ పూర్తి చేయాలి ◆ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు

**రామగిరి, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తిచేయలని డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం జి.ఎం కార్యాలయం నందు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తోపాటు సంబధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్జీ కోల్ మైన్ ప్రాజెక్ట్ పురోగతి పనులు, ఓసిపి-టు ఉపరితల గని పురోగతి పనులు, సి-5 ఓబి (మట్టి వెలికితీత) పై డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు చర్చించి, దిశానిర్దేశం చేసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, అలాగే ఓసిపి-టు ఉపరితల గని పురోగతి పనులు త్వరగ పూర్తి చేయాలని, నిర్దేశించిన ఓ.బి (మట్టి వెలికితీత), బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా ఎప్పటికప్పుడు కార్యాచరణ సిద్ధం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. భద్రతతో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా ఆరు నెలల సమయం ఉందని, ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. అనంతరం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించి



నడుస్తున్న పనుల వివరాలను తెలుసుకున్నారు.ఈ సమావేశంలో రెస్క్యూ జీ.ఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖర్ బాబు, కె. యాదయ్య, ఎస్వోటుజిఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, రఘురామ్, మేనేజర్లు పాపయ్య, కె.వి.రామరావు, పెంచలయ్య, సుధాకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, ఇతర అధికారులు, సి-5 అధికారులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ఇల్లంతకుంట, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులను పంపిణీ చేశారు.ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే నిరుపేదలకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతనందిస్తుండగా, మండలంలో ఇప్పటి వరకు 20 విడుతల్లో 1129 మందికి 2,93,00,500 చెక్కులు మంజూరు కాగా, 20వ విడుతలో 71 మందికి 18,16,500 రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడిఓ వై శశికళ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, నాయకులు పసుల వెంకటి, అంతగిరి,రాజేశం, వీరేశం, రజనీకాంత్, కె.రాంప్రసాద్, వెంకటరెడ్డి, తీగల పుష్పలత, జ్యోతి, సురేందర్ రెడ్డి, మామిడి రాజు, గొడుగు హరికుమార్, సంజీవ్, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతో వేడుక.. చెరగని జ్ఞాపక

- పుట్టినరోజు వేడుకలో చెట్టు నాటడం - ఓ మంచి పని చేశామనే తృప్తి
- పర్యావరణానికి అంకితంగా గౌడ సత్తన్న కుటుంబం

**రామగిరి, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):-** సింగరేణి ఉద్యోగి, పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న కుమార్తె వైష్ణవి పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం నాడు సింగరేణి సెంటనరీ కాలనీలోని మార్కెట్ ఏరియాలో చెట్టు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగిరి ఏఎస్ఐ వినోద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తరహా సాంప్రదాయాలతో పుట్టినరోజులు జరుపుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుంది. ఒక్కొక్కరి చొరవతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. ఒక చెట్టు నాటితే అది తరం తరం ప్రాణ వాయువునందిస్తుంది అని పేర్కొన్నారు. అనంతరం గౌడ సత్తన్న మాట్లాడుతూ పిల్లల పుట్టినరోజులు కేకుల కంటే ఇలా చెట్లు నాటడం వల్ల వారిలో సహజ ప్రేమ, ప్రకృతి పట్ల గౌరవం పెరుగుతుంది అన్నారు. ఆయన నేటి తరానికి పర్యావరణంపై చైతన్యం కలిగించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యుల పుట్టినరోజుల సందర్భంగా చెట్లు నాటుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సెంటనరీ కాలనీ నివాసితులు పాల్గొన్నారు.





# ఈ నెల 16న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 16న రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ ,రిటైల్ ట్రైన్ మొత్తం 50 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 16న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8247656356, 7207917714, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ప్రకటనలో తెలిపారు.

# సింగరేణి కాలువ తవ్వకంతో పంట నష్టం

- బాధిత రైతు ఉడుత అశోక్ ఆవేదన



**రామగిరి, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి కాలువ తవ్వకంతో ఒక రైతు పంటకు నష్టం వాటిల్లింది. లద్నాపూర్ భూనిర్వాసితులకు రత్నాపూర్ గ్రామ శివారులో ఇంటి స్థలాలు ఇచ్చారు. రాంనగర్, రత్నాపూర్ పాత ప్లాట్లు, పన్నూరు నుంచి వచ్చే వరద నీరు వెళ్లిపోవడానికి రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వరకు భూసేకరణ చేశారు. ఇందులో నుంచి భారీ మట్టి కాలువ తవ్వించారు. సిమెంట్ కాలువ నిర్మించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు అది కాస్తా కూలిపోతుంది. ఇదే క్రమంలో ఈ కాలువకు గండి పడి పక్కనే ఉన్న ఉడుత అశోక్ పొలంలోకి వరద నీరు మరలి పంట నష్టం జరిగింది. దీంతో ఆయన పంటకు నష్టం వాటిల్లింది. ఈ విషయంపై స్థానిక జీఎం కు ఆగస్టు నెలలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రైతు ఉడుత అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సింగరేణి అధికారులు స్పందించి రైతుకు జరిగిన పంట నష్టం పై విచారణ జరిపి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పివీరావు డిమాండ్ చేశారు.

# సాదారణ ప్రసవాలకై ఆశాల కృషి......

# అభినందించిన ఆరోగ్య కేంద్ర సిబ్బంది

**మానకొండూర్, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ -1లో ఈ ఏడాది ఎప్రిల్ నుండి అక్టోబర్ నెల వరకు7 సాధారణ ప్రసవాలు నిర్వహించగా ఆశాలు యు.శాంతా -5, కె.రోజా-2 సాధారణ ప్రసవాలు జరిగేలా తమ వంతు కృషి చేసినట్లు ఆరోగ్య కేంద్ర సిహెఓ బదావత్ రాజు నాయక్ తెలిపారు.దీనికోసం వైద్యురాలు మైథిలి,ఎంఎల్హెచ్పి సూపర్వైజర్ స్నేహిలత, ఏఎన్ఎం కృష్ణవేణి సాధారణ ప్రసవాలు, ప్రసవానంతరం ఉండే ఇబ్బందులపై ఇద్దరు ఆశాలకు అవగాహన కల్పించి ప్రోత్సహించారని తెలిపారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సల్మాన్,సిహెచ్ఓ బదావత్ రాజు నాయక్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశాలు శాంతా, రోజాలను సోమవారం ప్రత్యేకంగా అభినందించారు.

# కబడ్డీ పోటీలకు అక్షర స్కూల్ విద్యార్థి ఎన్నిక



**ఎండపల్లి, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):** ఉత్తమ విద్యతో పాటు ఆటలలో పోటీ తత్వమే విద్యార్థుల ప్రతిభకి నిదర్శనమని అక్షర స్కూల్ హెడ్ మాస్టర్ అనంతరెడ్డి, కరస్పండెంట్ ఆశిరెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ఎంపికలో అండర్ 14బాలుర కబడ్డీ ఆటలో ఎండపల్లి మండలం రాజారాంపల్లిలోని అక్షర హై స్కూల్ విద్యార్థి గాలిపెల్లి నాని ఉమ్మడిజిల్లా కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగబోవు ఉమ్మడి జిల్లా ఎంపికకి మంగళవారం వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అక్షర స్కూల్ యాజమాన్యం హెడ్ మాస్టర్ వై. అనంతరెడ్డి, కరస్పండెంట్ ఇ. ఆశిరెడ్డి, పి టి ఎస్. వసంత లు ఎన్నికైన విద్యార్థిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ... విద్యబుద్ధులతో పాటు అట పాటలలో చురుకుగా పాల్గొన్ని విద్యార్థులు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల విజయాలే కీర్తి ప్రతిష్టలని అన్నారు. ఈ కార్యక్రమంలో వై. మంగ, ఇ. లత, జి. జ్యోతి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**ముత్తారం.అక్టోబర్.13.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు.ఇటీవలే మరణించిన కంకణాల లక్ష్మీ,పూదరి స్వరూప,దాసరి ఓదమ్మ,,ఎర్రవెల్లి లింగారావు పింగిలి మాణిక్యమ్మల కుటుంబాలను పరామర్శించి అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న అల్లాడి రవీందర్ రావు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, శేరు స్వామి, తదితరులు ఉన్నారు.

# వారసత్వ ఆస్థిని కాజేయ్యాలని చూస్తున్నారు

**- అధికారులు న్యాయం చేయాలని బాధితులగోడు**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన వందేళ్ళ ఆస్థిని దౌర్జన్యంగా కాజెయ్యాలని చూస్తున్న వారినుండి కాపాడి తమకు న్యాయం చేయాలని బాధితులు గోడు వెళ్ళబోసుకున్నారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారసురాళ్ళు నాగుల విజయకుమారి, గోషిక సరోజ, గోషిక పుష్పలత మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణం రాజీవ్ నగరులో తమకు చెందిన విలువగల ఇంటితో కూడిన భూమి ఉందని, జంగం దేవేందర్ రెడ్డి అనే వ్యక్తి రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తమ ఇంటినికూల్చి భూమిని ఆక్రమించుకునే ప్రయత్న చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటిపక్కనే ఉన్న వేరే సర్వే నంబరులో భూమిని కొనుగోలు చేసిన దేవేందర్ రెడ్డి, మా ఇల్లు భూమిని సైతం అందులో కలుపుకోవడాని చూస్తున్నాడని పేర్కొన్నారు. ఇదే విషయమై మున్సిపల్, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, దీంతో ప్రజావాణిలో కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు వారు వివరించారు. దళితులమనే కారణంతో తమభూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్న జంగం దేవేందర్ రెడ్డికి అధికారులు వంతపాడుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమభూమిని తమకు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో చింతల స్వామీదాస్, బుస్స సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిపార్ట్మెంటల్ స్థాయి హాకీ పోటీలను ప్రారంభించిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్





**రామగిరి, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం -త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు హాకీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగులకు వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం. రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, డివైపిఎం వి. సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, తోపాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలకు పంపిణీ చేసే సరుకుల ధరలు పెంచడం హర్షణీయం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని వసతి గృహాలకు సరఫరా చేసే సరుకుల ధరలను పెంచడం హర్షనీయమని తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి లింగమూర్తి, కోశాధికారి భాస్కర్ అనిల్,ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగపురి మనోహర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ గురుకుల అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి వసతి గృహాల సప్లైదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఇతర అధికారులకు విన్నవించామని పేర్కొన్నారు. గత జూన్ నుండి వసతి గృహాలకు క్యాటరింగ్ కిరాణ, చికెన్, మటన్, కూరగాయలు పాత రేట్లతోనే వేస్తున్నామని దానివల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేట్లు పెంచడం వల్ల కొంత ఉపశమనం కలిగిందని కాంట్రాక్టర్లు వాపోయారు. మార్కెట్లో ఉన్న రేట్ల ప్రకారం మరోసారి పెంచాలని కోరారు. సరుకుల రేట్లు పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



**ఇల్లంతకుంట, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పోత్తూరు శివారులోని మానేరు వాగులో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పొత్తూరుకు చెందిన బండారి వెంకటయ్య(48)అనే వ్యక్తి హమాలి కూలీ కాగా ఆదివారం పనికి వెళ్ళి స్నానం చేసేందుకు సమీపంలోని మానేరు వాగులో దిగి గల్లంతయ్యాడు. సోమవారం ఉదయం వాగు వద్దకు వాకింగుకని వెళ్ళిన కొందరు గ్రామస్తులకు వాగులో వెంకటయ్య మృతుదేహం కనిపించగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి భార్య బండారి లక్ష్మి ఫిర్యాదు మేరకు అదనపు ఎస్ఐ జి.లక్పతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# కరీంనగర్ గడ్డపై... శ్రీనివాసుల ప్రభంజనం

**◆ శ్రీనివాసుల ఆత్మీయ సమ్మేళనం ◆ వేల సంఖ్యలో రక్తదానం ◆ ప్రపంచ రికార్డుకు అవకాశం ◆ ఒకే పేరు గల వ్యక్తుల మహా కలయిక ◆ అక్టోబర్ 26న కరీంనగర్ లో..**




**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** కరీంనగర్ గడ్డ పోరాటాలకు, రాజకీయ చైతన్యానికి ఉద్యమాలకు మారుపేరు మాత్రమే కాదు.. కొత్త కొత్త ఆలోచనలకు పుట్టినిల్లు. ఈ గడ్డపై మొదలుపెట్టిన ఏ ఉద్యమమైనా ఉగ్రరూపం దాల్చి జయకేతనం ఎగరేయడం ఖాయమని ప్రతి ఒక్కరు నమ్ముతారు. అలా ఒక సెంటిమెంటు స్థిరపడిపోయింది.తెలంగాణ ఉద్యమానికి కూడా మొట్టమొదటగా అగ్గి రాజేసింది ఈ గడ్డే . తెలంగాణ రాష్ట్ర సాధనలో కరీంనగర్ దే ప్రధాన పాత్ర అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆనాటి నక్సలైట్ల ఉద్యమం నుండి మొన్నటి స్వరాష్ట్ర సాధన వరకు జరిగిన ఎన్నో మరెన్నో గొప్ప గొప్ప కార్యాలకు వేదికగా నిలబడ్డది మన కరీంనగర్. కానీ ఈసారి అందుకు పూర్తి భిన్నంగా రాజకీయాలకు అతీతంగా వినూత్న రీతిలో మరో చారిత్రక ఘట్టానికి తెరలేపింది కరీంనగర్ గడ్డ. ప్రపంచ రికార్డును కూడా సాధించే దిశగా అడుగులేస్తున్నది... ఇంతకీ ఆ వివరాలు ఏమిటో చదవండి మరి. లక్షల మందితో రాజకీయ పార్టీలు మీటింగులు పెట్టడం మనందరికీ తెలిసిందే. కానీ ఒకే పేరు గల వ్యక్తులు వేల సంఖ్యలో ఒక దగ్గర సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా అరుదైన విషయం. ఈ మహాకార్యానికి కొద్ది రోజుల్లో కరీంనగర్ వేదిక కానున్నది. ఉట్నూరి శ్రీనివాసరెడ్డి అనే ఒక సాధారణవ్యక్తి మదిలో రెండు సంవత్సరాల క్రితం తట్టిన చిన్న ఆలోచన నేడు మహా ప్రభంజనంలా మారి ప్రపంచ రికార్డు సృష్టించడానికి తహతహలాడుతున్నది. రెండు సంవత్సరాల క్రితం శ్రీనివాస్ అనే పేరు గల వ్యక్తులతో ప్రారంభమైన వాట్సాప్ గ్రూపు కార్యక్రమాలు నేడు ప్రతి ఒక్క శ్రీనివాస్ కు చేరి వేల సంఖ్యలో ఒకచోట కలుసుకునే మహాకార్యానికి తెరలేపింది. ఇంటర్నేషనల్ గాడ్ గా పిలుచుకునే ఏడుకొండల వెంకన్న కు మారుపేరైన శ్రీనివాసులు వేల సంఖ్యలో ఒక చోట చేరడం అనేది అరుదైన విషయం. ఇలాంటి ఆలోచన రావడం... వెంటనే దానిని అమలు చేయడం... కరీంనగర్ గడ్డమీద పుట్టిన శ్రీనివాసుల వల్ల సాధ్యం కాబోతున్నది. ఈనెల 26న శ్రీనివాస్ అనే పేరు గల వ్యక్తులు కేవలం కలుసుకోవడమే కాదు.... మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి సన్నద్ధం అవుతున్నారు. అందులో అతి ముఖ్యమైనది తలసేమియా వ్యాధితో బాధపడుతున్న రోగులకు ప్రాణదానం చేయడానికి మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి వేల మంది శ్రీనివాసులు ఒకే రోజు తమ రక్తాన్ని అందించనున్నారు. ఇది కూడా రికార్డ్ గా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులతో ఈ విషయంపై చర్చించినట్టు శ్రీనివాసుల ఆత్మీయ సమ్మేళన ప్రధాన నిర్వాహకుడు ఊట్కూరి.శ్రీనివాసరెడ్డి ది క్రైమ్ న్యూస్ కు తెలియజేయడం జరిగింది. విశ్వవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులను కలిగిన ఏడుకొండల వెంకటేశ్వర స్వామి పేరు పెట్టుకున్న శ్రీనివాసులు మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో ముందుకు సాగడాన్ని ప్రతి ఒక్కరూ అభినందిస్తూ వీళ్లు తలపెట్టిన కార్యక్రమం విజయవంతం అవ్వాలని.. శ్రీనివాసల ప్రభంజనం ప్రపంచ స్థాయిలో మారుమోగాలని కోరుకుందాం.

**హాలో శ్రీనివాస్... చలో కరీంనగర్ కార్యక్రమ ప్రధాన నిర్వాహకుడు ఊట్కూరి. శ్రీనివాసరెడ్డి**



## ఆదర్శ విద్యార్థికి బహుమతి అందజేస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**◆ పప్పెట్ షో విభాగంలో విజేతగా నిలిచిన సాత్విక**

**భూపాలపల్లి/కాటారం/అక్టోబర్ -13: (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ లోని డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీఆర్ హెచ్ఆర్డీ)లో ఆదివారం జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి టాలెంటోత్సవ్-2025లో కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని కే.సాత్విక తన ప్రతిభ చాటింది. పప్పెట్ షో విభాగంలో విజేతగా నిలిచి మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు, మెడల్, సన్మానం అందుకుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 2500 మంది విద్యార్థులు పాల్గొన్న జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆదర్శ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని సాత్విక విజేతగా నిలవడం పట్ల మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్య సలహాదారుడు రామ్ కమల్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అకెళ్ల రాఘవేంద్ర, డాక్టర్ రాధాలు ప్రత్యేకంగా అభినందించారు. దేశవ్యాప్తంగా పట్టణాలలోని ప్రముఖ స్కూల్స్ నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో జాతీయ స్థాయిలో సాత్విక విజేతగా నిలిచేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు బీఏరావు, అక్బర్, లావణ్యలను, ప్రోత్సహించిన తల్లిదండ్రులు కోమల, కుమారస్వామిలను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషితలు అభినందించి సన్మానించారు. ఆదర్శ విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దడం వల్లనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ పబ్లికేషన్స్ ఎండీ చంద్రశేఖర్, ప్రతినిధులు అనంత లక్ష్మీ, సాయిశాంత్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# కాలేశ్వరం జోన్ స్థాయి క్రీడల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ కిరణ్ కరే

**◆ క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడతాయి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**







**భూపాలపల్లి, అక్టోబర్ - 13:(ది క్రైమ్ న్యూస్):** క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను సీసీఎఫ్ డా ప్రభాకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అటవీశాఖ సిబ్బందితో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడల యొక్క స్ఫూర్తిని ప్రదర్శించారు. కలెక్టర్ స్మాష్లు, ఎస్పీ సర్వీసులు చేయగా సిబ్బంది ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జోన్ స్థాయి అధికారుల మధ్య వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారం, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. అలాగే సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై నాటకాలు, పాటలు కూడా ప్రదర్శించనున్నారని సీసీఎఫ్ డా ప్రభాకర్ రావు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ సిబ్బంది సేవలను అభినందించారు. క్రీడలు ఆడటం వల్ల మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, మండల అటవీ అధికారులు, పరిశీలకులు, సామాజిక అటవీ సిబ్బంది, గ్రామ అటవీ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జోన్ స్థాయిలో విజేతలకు చివరి రోజు పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడనుంది. ప్రారంభ మ్యాచ్ తొలుత ములుగు, ఆసిఫాబాద్ జిల్లాల జట్లు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, ఐదు జిల్లాల డీఎఫ్ఓలు, అటవీ శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలి




**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు. మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్యాంపులో భాగంగా మూడవరోజు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా 50 మంది వాలంటీర్లు ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగస్వాములైన విద్యార్థులను డాక్టర్ సుగుణాకర్ రాజు, వైద్యాధికారి బి. నందనాదేవిలు అభినందించారు. డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ .... విద్యార్థుల్లో సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సేవా భావం పెంపొందించేందుకు, సమాజం పై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ క్యాంపులు అభినందనీయమన్నారు. దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలమని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మీరాజ్, ప్రియాంక, శంకర్, మానస, అధ్యాపకులు చైతన్య, రజిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పూజ, లావణ్య, భవాని, శ్రావ్య, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి జేఏసీ ఏర్పాటుకై కార్యచరణ

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అనేక ఉద్యమాలకు వేదికగా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే ఉద్యమంలో భాగస్వామ్యం కానుంది. సోమవారం ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ అధ్యక్షత వహించిన సమావేశంలో పలు విద్యార్థి సంఘాలు బీసీ ఉద్యమానకి మద్దతు తెలిపాయి. బీసీల సమస్యే ఈ దేశ సమస్య అని.... మరో సామాజికి ఉద్యమానికి ఓయూ వేదికి కావలసిన అవసరం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు ఏకాభిప్రాయం తెలియచేశారు. తెలంగాణ ఉద్యమ తరహాలో విద్యార్థి జేఏసీ ఏర్పాటు చేసి పల్లె పల్లెన ఉద్యమ ఆవశ్యకతను తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 15న ఆర్ట్స్ కాలేజ్ న్యూ సెమినార్ హాల్‌లో



జరగబోయే "ఐక్య కార్యచరణ" సమావేశానికి అన్ని విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు, మేధావులు, కళాకారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు ఆర్ ఎన్ శంకర్, అంసా అధ్యక్షులు నామ సైదులు, పోలిటికల్ జేఏసీ వలిగొండ నర్సింహ, నాయి బ్రాహ్మణ విద్యార్థి సంఘం అధ్యక్షులు రవి, సమాజికి ఉద్యమ కారుడు శ్రీకాంత్, ఎంఎస్ఎఫ్ ఓయూ ప్రెసిడెంట్ మంద రాజు, టిఎస్‌పి ఓయూ ప్రెసిడెంట్ నూకల మధు, ఎఐఓబీసీ గణేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ అశ్వణ్, భాస్కర్‌తో పాటు విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సోలార్ గ్రామంగా చీకుపల్లి

## - సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి





**భూపాలపల్లి, అక్టోబర్ -13:(ది క్రైమ్ న్యూస్):** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి నేడు ములుగు లోని వాజేడు మండలం చీకుపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ గృహాలకు సోలార్ విద్యుత్ అందించడం కోసం సోలార్ ప్లాంట్ అమర్చడం కోసం స్థలము పరిశీలించడం జరిగిందని తెలిపారు. సోలార్ ప్లాంట్ అమర్చడం వలన విద్యుత్ అంతరాయాలు ఉండవని, ఏజెన్సీప్రాంతాలు అవడం వలన పెద్ద చెట్లు విరిగి లైన్‌ల పై అంతరాయాలు జరిగే అవకాశం ఉంటుందని, వీటినంటిని నివారించడానికి సోలార్ ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ శ్రీ టి. మధుసూదన్ భూపాలపల్లి ఎస్సీ మల్చూర్ నాయక్, ములుగు డివిజనల్ ఇంజనీర్ ఫుల్ సమ్ నాగేశ్వరరావు, ఎమ్మార్పీ మరియు కన్స్ట్రక్షన్ డివిజనల్ ఇంజనీర్ సదానందం ఎన్విపురం ఆపరేషన్ ఏడిఈ స్వామి రెడ్డి ఆపరేషన్ ఏఈ అర్షద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యర్థుల సక్సెస్కు - కేరఫ్ నారాయణ విద్యసంస్థలు

◆ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్ ◆ ముఖ్య అతిదులుగా మండల విద్యాధికారులు మనోజ్ కుమార్, నెహ్రు నాయక్

**వరంగల్ హన్మకొండ బ్యూరో చీఫ్ (ది క్రైమ్ న్యూస్): అక్టోబర్13:** వరంగల్ జిల్లాలో జోనల్ స్థాయిలో ఐశ్వర్య కన్వెన్షన్ హాల్ హన్మకొండ లొ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మాస్టర్ ఒరేంటర్ కాంటెస్ట్ కార్యక్రమం ఘనగా నిర్వహించినట్లు ప్రకటనలొ తెలిపారు, వరంగల్ జోనల్ స్థాయిలొ ఉన్న నారాయణ స్కూల్స్ కాజిపేట్ బ్రాంచ్, జనగాం బ్రాంచ్, హన్మకొండ బ్రాంచ్, హంటర్ రోడ్ బ్రాంచ్, నుండి విద్యార్థులు, తల్లి దండ్రులు పెద్ద మొత్తంలో దాదాపు 1500 మంది పాల్గొని ఉత్సాహ పూరిత వాతావరణంలొ విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా కాజిపేట్, హన్మకొండ మండల విద్యాధికారులు బి మనోజ్ కుమార్, జి నెహ్రు నాయక్ హాజరయారు, విరితో పాటు టీ రఘు అసిస్టెంట్ ప్రొపెసర్, స్కూల్ అసిస్టెంట్ లొ ఉన్నారు, గౌరవ అతిధిగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానఇమ్రాన్ హాజరై విద్యార్థిలను ప్రోత్సాహంచారు, జ్యోతి ప్రజ్వాలనాతో కార్యక్రమం మొదలయింది, ఈ కార్యక్రమం చామ్స్, హైస్కూల్ విద్యార్థులు తమ యొక్క ప్రతిభను కనబరిచారు, కమ్యూనికేషన్ నై పుణ్యాల పై విద్యార్థులు ఫోటపోటీగా, అదేవిదంగా ఆట పాటలతో, నృత్యలోతో ఆనందోత్సవలా మధ్య కార్యక్రమం



కొనసాగిందన్నారు గెలుపొందిన విద్యర్థులకు ప్రధమ ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు, ఈ సమావేశంలో నాలుగు బ్రాంచుల ప్రిన్సిపాల్స్ వి అలేఖ్య, ఫరహన, అనిత, మమత, జోనల్ కోఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శ్యమల, శిరీష, వై స్ ప్రిన్సిపాల్స్ అకాడమిక్ డిన్స్, ఏ ఓస్ తదితరులు ఉన్నారు.

# ఈటలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..

**జమ్మికుంట అక్టోబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపైన పిర్యాదు చేయడం జరిగింది. గత మూడు రోజుల నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పైన కొంతమంది టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా అతనిపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వాట్సాప్ గ్రూపులో ప్రచార చేయడం జరుగుతుంది. ఈరోజు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో బిజెపి నాయకులు కొమ్ము అశోక్ వారి పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. టిఆర్ఎస్ నాయకులు ఈటల రాజేందర్ పైన ఆరోపణ చేయడం సరి కాదని వారు గుర్తు చేశారు. ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. స్థానిక శాసనసభ్యులు ఎన్నికల సమయంలో హుజరాబాద్ నియోజకవర్గం వర్గానికి 1000 కోట్ల రూపాయలు ఇస్తానని సభాముఖంగా వాగ్దానం చేసి ఇప్పటికి ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకురాలేదని వారు ఎద్దేమే చేశారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు పిచ్చి పిచ్చి ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే రీల్స్ వీడియోస్ పైన ఉన్న శ్రద్ధ ఓటు వేసి గెలిపించిన హుజురాబాద్ ప్రజలపై లేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో



జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్. శ్రీరామ్ శ్యామ్, ఫిషరీస్ డైరీ కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు బోయిని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాల్లో జిల్లా జట్లు




**మానకొండూర్, అక్టోబర్ 13(ది క్రైమ్ న్యూస్):** ఈనెల 10,11,12 తేదీల్లో కొమురం భీం ఆసీఫాబాద్ జిల్లా గోలేటి టౌన్ షిప్ లో నిర్వహించిన సెపక్ తక్రా సబ్ జూనియర్, జూనియర్ బాల బాలికల 11వ రాష్ట్ర స్థాయి పోటీల్లో సభ్ జూనియర్ విభాగంలో కరీంనగర్ జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానం (సిల్వర్ మెడల్), బాలుర జట్టు తృతీయ స్థానం (బ్రౌజ్ మెడల్) జూనియర్ విభాగంలో బాలికల, బాలుర జట్లు తృతీయ స్థానం (బ్రౌంజ్ మెడల్) సాధించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ సెక్రటరీ గన్ను విజయ భాస్కర్, జాయింట్ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి,కోచ్ కుమార్ తెలిపారు.

# జిల్లా స్థాయిలో సత్తా చాటిన జమ్మికుంట మండల విద్యార్థులు..

## - అండర్ 14 బాలికల కబడ్డీ రెండో స్థానంలో నిలిచిన జమ్మికుంట జట్టు






**జమ్మికుంట అక్టోబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం రోజున ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి అండర్ 14 బాలికల బాలుర కబడ్డీ పోటీలను నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల జట్లు పాల్గొనగా బాలికల కబడ్డీ తిమ్మాపూర్ మండలం మొదటి స్థానం, జమ్మికుంట మండలం రెండో స్థానంలో నిలిచింది. ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కరీంనగర్ జిల్లా వేణుగోపాల్ బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో నుండి జోనల్ లెవల్ కు ఎంపికైనా క్రీడాకారులు రేపు పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జోనల్ లెవల్లో పాల్గొంటారు. జమ్మికుంట నుండి బాలికలు కేజీబీవీ జమ్మికుంట సిహెచ్.లాస్య, జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి పి.అక్షర, బాలుర కబడ్డీ సెయింట్ థామస్ శ్రావణ్, పాల్గొంటారని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు.రెండో స్థానంలో నిలిచిన బాలికల కబడ్డీ జట్టుకు విద్యార్థులకు ఎంఈఓ హేమలతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయని ఉపాధ్యాయులు వీరన్న, శ్రీలక్ష్మి, శ్రీనివాస్, రేణుక, ప్రేమలత,ఉమా,మంగ,తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ బస్ డిపో మేనేజర్

**భూపాలపల్లి, అక్టోబర్ -13: (ది క్రైమ్ న్యూస్):** భూపాలపల్లి జిల్లా పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు విజ్ఞప్తి. తేదీ అక్టోబర్-14 ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ అమాంఛ ఇందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించబడునని తెలిపారు. జిల్లాలో ఏవైనా బస్సులకు సంబంధించిన సమస్యలపై తెలియజేయాలనుకునే వారు ఈసెల్ నెంబర్ 9959226707కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి కొరకై ప్రజల యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలను తెలియజేసి సహకరించాలని కోరారు.



# ఘనంగా ప్రపంచ పాస్టర్ల దినోత్సవం..



**హుజురాబాద్ అక్టోబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ పాస్టర్ల దినోత్సవం సందర్భముగా సోమవారం రోజున హుజురాబాద్ లోని అగాపే ప్రార్థన మందిరంలో హాజరైన సేవకులందరునీ నియోజకవర్గ ప్రెసిడెంట్ పాస్టర్ నాగిశెట్టి డానియల్, డోర్కా రాణి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కమిటీ నాయకులు, నియోజకవర్గ కమిటీ నాయకులు పాల్గొనగా అందరికీ శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సెక్రటరీ టి ఎలీషా, డేవిడ్ రాజ్, పి ఆర్ నెల్సన్, ప్రేమ్ కుమార్, అశోక్, జోసెఫ్, సారంగపాణి, కిరణ్, అజయ్, సంసోన్, దానియేలు, ఆంధ్రయ తదితరులు పాల్గొన్నారు.

# మిథాలీ రాజ్‌కి ఆంధ్రలో దక్కిన గౌరవం హైదరాబాద్‌లో దక్కలేదు...



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** విశాఖపట్నంలోని ఏసీఏ స్టేడియంలో హైదరాబాద్ మాజీ క్రికెటర్, టీమిండియా మహిళల జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, భారత మాజీ క్రికెటర్ రావి కల్పన స్టాండ్స్‌ను ప్రారంభించిన ఐసీసీ చైర్మన్ జైషా, ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేష్, ఏసీఏ అధ్యక్ష, కార్యదర్శులు కేశినేని చిన్ని, సానా సతీష్ పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..



**ఇల్లందకుంట అక్టోబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపైన ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో బిజెపి నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. గత మూడు రోజుల నుండి ఈటల రాజేందర్ పైన టిఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా అనుచిత వాక్యాలు చేస్తూ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కొందరు టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పరువు మొత్తం కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారని వారు గుర్తు చేశారు. ఆ టిఆర్ఎస్ నాయకులు ఈటల రాజేందర్ యొక్క అండదండలతో ఆర్థికంగా పైకి వచ్చిన విషయం మర్చిపోయారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీష్ జిల్లా మాజీ చైర్మన్ బోయిని ఈ కార్యక్రమంలో ఫిషరీష్ జిల్లా మాజీ చైర్మన్ బోయిని నారాయణ, రేణిగుంట్లకుమార్,సతీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర మాటలు పట్టించుకోను..

# మంథని అభివృద్ధే నా ధ్యేయం..

● ప్రజల సంక్షేమం కోసం ప్రతీ రోజూ కష్టపడి పనిచేస్తున్నాం ● ప్రతి సమస్యకు తక్షణమే స్పందించి పరిష్కారం చూపిస్తున్నాం ● గ్రామల అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ప్రజా సమస్యలే మా ఏ జెండా ● తెలంగాణ రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు





**మంథని, (ది క్రైమ్ న్యూస్): అక్టోబర్ 13-** పేదల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్ కోసం, రైతుల అభివృద్ధి కోసం, మహిళల ఆర్థిక సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చిల్లర మాటలు పట్టించుకోనని సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో రామగిరి, కమాన్పూర్, మంథని, ముత్తారం మండలాలకు సంబంధించి 87 మంది లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు, 38 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని అన్నారు. వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వ ఉద్యోగులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సకాలంలో వేతనాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే చెక్కులు, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అమలు ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని పేద ప్రజలను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రికార్డు స్థాయిలో నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా ఐటిఐ కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. ఏ.టి.సి కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఇటీవలే కాటారం లో 35 కోట్ల రూపాయలతో ఏటిసి ప్రారంభించామని మంత్రి తెలిపారు. 45 కోట్ల రూపాయల ఖర్చు చేసి మంథని పట్టణంలో నూతనంగా ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గం తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ ఏ.టి.సి కేంద్రం ఏర్పాటు కాబోతుందని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి కు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ మంథనీ పట్టణ హెడ్ క్వార్టర్ లో 30 కోట్ల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు వేసామని, అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ నిర్మాణానికి కోటి రూపాయలు, మున్నూరు కాపు భవనానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. మధుర పోచమ్మ ఆలయ అభివృద్ధికి 25 లక్షల, వినాయక మండపం 10 లక్షలు, మహా లక్ష్మి దేవాలయానికి 10 లక్షలు, చిన్నప్ప-పెద్దప్ప ఆలయానికి 10 లక్షలు, మహిళా. భవనానికి 50 లక్షల కేటాయించామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు రిక్రియేషన్ అయ్యేందుకు 50 లక్షల మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజల ఇంట్లో వివాహాల సమయంలో ఇబ్బందులు కాకుండా ఉండేందుకు కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి కమ్యూనిటీ వాళ్లు చిన్న కమిటీ ఏర్పాటు చేసుకుని త్వరగా తిను కమిటీ హాల్స్ నిర్మాణం పూర్తి చేసుకోవడంలో కృషి చేయాలని అన్నారు. కమిటీ హాల్స్ నిర్మాణానికి అవసరమైన భూమి ఎంపిక చేసి త్వరగా టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఏటీసీ కేంద్రంలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతినెల 2000 రూపాయలను స్కాలర్షిప్ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి..

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ యం.మను చౌదరి





**శామీర్ పేట కలెక్టరేట్, అక్టోబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు సమర్పించిన ఆర్జీలపై సత్వరమే స్పందించాలి జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి. ప్రజల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని , దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని, అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తులకుగాను అర్జీదారులకులకు తగు కారణాలు తెలపాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈరోజు ప్రజావాణిలో 81 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.ం

## సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎన్నికల తనిఖీ పర్యటన





**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్): అక్టోబర్ 13:** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గారితో పాటు డీసీపీ గారు, ఏసీపీ బాలానగర్ గారు కలిసి సనత్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్పతరువు జంక్షన్, ఎర్రగడ్డ వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్పోస్ట్ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రతి చెక్పోస్ట్ వద్ద క్రమశిక్షణ, అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. తరువాత కమిషనర్ గారు ఎర్రగడ్డ ప్రాంతంలోని కీలక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ, సిబ్బంది విధి నిర్వహణను సమీక్షించారు. ఏవైనా ఘటనలు చోటు చేసుకోకుండా, ఎన్నికలు ప్రశాంతంగా మరియు సజావుగా జరిగేలా చూడాలని అధికారులు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కమిషనర్ గారు మాట్లాడుతూ, “ప్రతి ఓటరుకు భద్రతతో కూడిన వాతావరణం కల్పించడం మన బాధ్యత. ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలి,” అని అన్నారు. ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా పోలీసులు ప్రవర్తించాలని ఆయన సూచించారు.

## మాలల రణభేరి మహాసభ ను జయప్రదం చేయండి..

● మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య..







**శామీర్ పేట, అక్టోబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మాలలకు చేసిన అన్యాయం పై ప్రశ్నించేందుకు నవంబర్ 23 న హైదరాబాద్ లో జరిగే మాలల రణభేరి మహాసభ ను విజయవంతం చేయాలని సోమవారం బైక్వాసోమవారం బైక్ ర్యాలీతో ప్రజలకు పిలుపునిచ్చారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్, మాల మహానాడు మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి సరళ గార్ల బృందానికి బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం. మాలల రణభేరి మహాసభ విజయవంతం కోసం మాలల చైతన్య యాత్రలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కు విచ్చేసిన మాల మహానాడు బృందానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మోహన కృష్ణ నాయకత్వంలో శామీర్ పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దఎత్తున ఘన స్వాగతం పలికి, యువత బైక్ ర్యాలీ తో ఉప్పర్ పల్లి లోనీ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు తోడ్కొని వెళ్ళగా దారి పొడవున అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు గార్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత జనాభా లెక్కలు లేకుండా, ఎలాంటి ఎంపరికల్ డేటా తీసుకోకుండా, సుప్రీం కోర్టు సూచనలను పాటించకుండా, 2011 జనాభా లెక్కలతో వర్గీకరణ చేసిందని, రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో మాలలకు తీవ్ర నష్టం జరిగేలా సబ్ కమిటీ సభ్యులు కుట్రపూరితంగా చేశారని, 5% కేటాయించిన గ్రూప్ 3 లోని మాలలకు, 1% ఉన్న గ్రూప్ 1 లోని వారికంటే తక్కువ ఉద్యోగాలు వస్తున్నాయంటే 1% కంటే తక్కువ రిజర్వేషన్ ను మాలలకు కేటాయించారని ఇదేనా కాంగ్రెస్ సామాజిక న్యాయం అని వారు దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మాలలకు చేసిన అన్యాయం పై ప్రశ్నించేందుకు నవంబర్ 23 న హైదరాబాద్ లో జరిగే మాలల రణభేరి మహాసభ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మోహన కృష్ణ అధ్యక్షతన జరుగగా, నాయకులు లాలి ప్రసాద్, లింగం, బాలేష్,రాజు, బలరాం, నరసింహ వెంకటేష్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

## టెన్షన్లో ఉన్నారా.. ఇలా చేస్తే చాలా త్వరగా రిలాక్స్ అవ్వోచ్చు..

కాలంతో పరిగెడుతున్న జీవితాలు మనవి. ఎప్పుడూ ఉరుకులు పరుగుల జీవితాలే. కాస్త టైమ్ దొరికితే రిలాక్స్ అవ్వడానికి చూస్తాం. కానీ టైమే ఉండదు. దీనికి తోడు పని ఒత్తిడి.అందుకే చాలా మంది స్ట్రెస్ ఫీల్ అవ్వడం ఒక్కోసారి ఫ్రెస్టేట్ కూడా అవుతాం. దీంతో మానసిక ప్రశాంతత అనేది లేకుండా పోతుంది. స్ట్రెస్ కారణంగా ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయి. అయితే వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే ఇలా చేయండి అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు రెగ్యులర్ పనులన్ని పూర్తయిపోయాక.. బాడీ అంతా అలసిపోయిన కానీ నిద్ర రాదు. వర్క్ టెన్షన్, ఒత్తిడి కారణం ఏదైనా రిలాక్స్ అవుదామని అనుకున్నా నిద్ర రాదు. ఇలాంటివి మనం రెగ్యులర్?గా గమనిస్తూ ఉంటాం. ఆందోళనలో ఉన్నప్పుడు ఇలా నేలపై పడుకోవడం ద్వారా అసంకల్పిత ప్రతీకార చర్యను శాసించే నాడులు ఉత్తేజం చెంది.. ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దీంతో మనసు కుదటపడుతుంది అని అంటున్నారు నిపుణులు. నిత్యం యోగా, ఆసనాలు, ధ్యాసం లాంటివి చేసే వారికి ఇవన్నీ కొత్తేమీ కాదు. కానీ వీటిని రెగ్యులర్గా చేయని వారికి కూడా ఈ శవాసనంచాలా చక్కగా ఉపయోగ పడుతుంది అని అంటున్నారు నిపుణులు.



## భోజనం చేశాక ఈ పనులు చేస్తున్నారా? అయితే డేంజర్!

ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార నియమాలు పాటించాలి. ఆహారాన్ని ఏ సమయంలో తినాలి? ఎంత మొత్తంలో తినాలి? తిన్న తర్వాత ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనేది ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలి. మనలో చాలామంది తిన్న తర్వాత ఏం చేయకూడదు అనేది తెలుసుకోకుండా ఏది పడితే అది చేస్తూ ఉంటాం. దీనివల్ల మన ఆరోగ్యం పాడవుతుంది. భోజనం చేశాక ఈ పనులు చెయ్యొద్దు భోజనం చేసిన తర్వాత మనం చేయకూడని పనులు చేస్తే అది మన జీర్ణ ప్రక్రియ పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే భోజనం తిన్న వెంటనే చేయకూడని కొన్ని పనులను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. భోజనం తిన్న వెంటనే చాలామందికి కాఫీ, టీ తాగే అలవాటు ఉంటుంది. ఇలా తిన్న తర్వాత కాఫీలు, టీలు తాగడం ఏమాత్రం మంచిది కాదు. %ూశ్రీంశీ =ఝుస% "ఏ బ్లడ్ గ్రూప్ వారికి ఎక్కువ వ్యాధులు వచ్చే అవకాశం ఉందో తెలుసా?" భోజనం చేశాక నిద్రపోతున్నారా? ఈ విధంగా చేస్తే మన శరీరంలో మనం తీసుకునే ఆహారంలో ఉన్న పోషకాలు శరీరం గ్రహించే శక్తి క్షీణిస్తుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతారు. ఇక భోజనం చేసిన తర్వాత నిద్రపోతే ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీని వల్ల అజీర్ణం, గుండెలో మంట, నిద్రలేమి వంటి సమస్యలు వచ్చి ఇబ్బంది పడతారు. ఇక చాలామంది భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగుతారు. ఇది కూడా మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే ఈ పనులతో డేంజర్ భోజనం చేసిన అరగంట తర్వాత నీళ్లను తాగితే మంచిది. తిన్న వెంటనే నీళ్లు తాగితే ఆహారం జీర్ణం కావడానికి మన బాడీలో సహకరించే ఎంజైమ్స్ తక్కువగా ఉత్పత్తి అవుతాయి. దీనివల్ల ఆహారం సరిగ్గా డైజెస్ట్ కాదు. ఇక చాలామందికి తిన్న తర్వాత స్నానం చేసే అలవాటు ఉంటుంది. ఇది కూడా ఏమాత్రం మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే స్నానం చేస్తే రక్త ప్రసరణలో మార్పులు వస్తాయి. దీనివల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. భోజనం చేశాక స్నానం, వ్యాయామం మంచిది కాదు అజీర్ణం, కడుపుబ్బరం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి భోజనం చేసిన వెంటనే స్నానం చేయడం ఏమాత్రం మంచిది కాదు. ఇక భోజనం చేసిన వెంటనే వ్యాయామం కూడా చేయకూడదు. ఇది కూడా మన జీర్ణ వ్యవస్థ పైన ఎఫెక్ట్ చూపిస్తుంది. కనుక భోజనం చేసిన తర్వాత వీటి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.ం

# హెన్నా వాడుతున్నారా ?
# నల్లని మెరిసే జుట్టు కావాలంటే ఇవి చేర్చండి!



జుట్టు సంరక్షణలో హెన్నా (మెహందీ) అనేది ఒక పురాతన , శక్తివంతమైన సహజ ఔషధం. ఇది జుట్టుకు అద్భుతమైన రంగును ఇవ్వడమే కాకుండా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. హెన్నా సహజంగా ఎరుపు-గోధుమ రంగును కలిగి ఉంటుంది. అయితే, కొన్ని సహజ పదార్థాలను కలిపితే, మీరు మీ జుట్టుకు కావలసిన నలుపు రంగును పొందవచ్చు. అంతేకాకుండా, ఈ సహజ హెన్నా ప్యాక్ మీ జుట్టుకు అదనపు మెరుపును కూడా అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజమైన హెన్నాను ఉపయోగించడం మీ జుట్టు ఆరోగ్యానికి ఎల్లప్పుడూ ఉత్తమమైనది. నలుపు , మెరిసే జుట్టును సహజంగా పొందడానికి హెన్నా హెయిర్ ప్యాక్‌లో కలపాల్సిన ముఖ్యమైన పదార్థాల గురించి తెలుసుకుందాం.. ఉసిరికాయ (ఆమ్లా): ఉసిరికాయ జుట్టు సంరక్షణలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఉసిరికాయ జుట్టును నల్లగా చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. హెన్నాలో ఉసిరికాయ పొడిని కలపడం వల్ల, జుట్టు యొక్క సహజ నలుపు రంగు మరింత మెరుగుపడుతుంది. అంతేకాకుండా, ఉసిరికాయ జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు చుండ్రును తగ్గిస్తుంది. ఉసిరికాయ జుట్టుకు సహజమైన కండిషనర్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. హెన్నా ఎరుపు-గోధుమ రంగును ఇస్తే, ఇండిగో పొడి నీలి రంగును అందిస్తుంది. హెన్నా , ఇండిగో పొడిని కలిపి ఉపయోగించడం ద్వారా, మీరు మీ జుట్టుకు కావలసిన ముదురు నలుపు రంగును పొందవచ్చు. ఇండిగో పొడి జుట్టును రంగు వేయడమే కాకుండా, జుట్టును మృదువుగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు యొక్క ఆకృతిని మెరుగుపరుస్తుంది మరియు జుట్టు చిట్లడాన్ని తగ్గిస్తుంది. కాఫీ పొడి: కాఫీ పొడి సహజంగా జుట్టుకు గోధుమ లేదా ముదురు గోధుమ రంగును ఇవ్వడానికి ఉపయోగిస్తారు. హెన్నాలో కాఫీ పొడిని కలపడం వల్ల, హెన్నా యొక్క ఎరుపు రంగు తటస్థీకరించబడుతుంది . జుట్టుకు సహజమైన నలుపు రంగు వస్తుంది. కాఫీ పొడి జుట్టును మృదువుగా, మెరిసేలా చేయడానికి కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు కుదుళ్లను ఉత్తేజపరుస్తుంది . జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా, కాఫీ పొడి జుట్టుకు ఒక ప్రత్యేకమైన సువాసనను అందిస్తుంది. %ూశీఙవతీవస దీఎ% టీ పొడి కషాయం (టీ డికాక్షన్): టీ పొడి కషాయం హెన్నా ప్యాక్ కోసం ఒక ముఖ్యమైన ద్రవ ఆధారం. సాధారణ నీటికి బదులుగా టీ పొడి కషాయాన్ని ఉపయోగించడం వల్ల, హెన్నా యొక్క రంగు విడుదల మరింత మెరుగుపడుతుంది . నలుపు రంగు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. టీ పొడి కషాయం జుట్టును నల్లగా చేయడమే కాకుండా, జుట్టుకు ఒక సహజమైన మెరుపును కూడా అందిస్తుంది. ఇది చుండ్రును తగ్గించడానికి మరియు, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. స్ట్రాంగ్ టీ డికాక్షన్ కోసం బ్లాక్ టీ లేదా కాఫీ టీ పొడిని ఉపయోగించవచ్చు.నిమ్మరసం: నిమ్మరసం హెన్నా ప్యాక్‌లో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది హెన్నా యొక్క రంగు విడుదలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్ హెన్నా ఆకుల నుండి రంగును సమర్థవంతంగా విడుదల చేస్తుంది, ఇది జుట్టుకు మరింత ప్రకాశవంతమైన రంగును అందిస్తుంది. అంతేకాకుండా, నిమ్మరసం చుండ్రును తగ్గించడానికి, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. నిమ్మరసం సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టుకు సహజమైన మెరుపును అందిస్తుంది. అయితే, నిమ్మరసం సున్నితమైన చర్మం కలిగిన వారికి చికాకు కలిగించవచ్చు, కాబట్టి కొద్ది మొత్తంలో మాత్రమే ఉపయోగించండి. హెన్నా హెయిర్ ప్యాక్ తయారీ విధానం: ఒక ఇనుప పాత్రలో హెన్నా పొడిని తీసుకోండి. మీకు జుట్టు పొడవును బట్టి హెన్నా పొడి మొత్తాన్ని నిర్ణయించుకోండి. అందులో ఉసిరికాయ పొడి, ఇండిగో పొడి, కాఫీ పొడిని కలపండి. మీరు ఎంత నలుపు రంగును కోరుకుంటున్నారో దాని ప్రకారం ఈ పొడుల మోతాదును సర్దుబాటు చేసుకోవచ్చు. ముదురు నలుపు కోసం ఇండిగో పొడిని ఎక్కువ మొత్తంలో ఉపయోగించండి. టీ పొడి కషాయాన్ని వేడి చేసి, కొద్దిగా చల్లారనివ్వండి. వేడి టీ కషాయాన్ని పొడి మిశ్రమంలో కొద్ది కొద్దిగా కలుపుతూ ఉండలు లేకుండా పేస్ట్‌లా తయారు చేసుకోండి. చివరగా, కొద్దిగా నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా లేదా కనీసం 8 గంటలు నానబెట్టండి. నానబెట్టడం వల్ల పదార్థాలన్నీ కలిసి హెన్నా రంగు బాగా విడుదల అవుతుంది. హెన్నా హెయిర్ ప్యాక్ ను ఎలా ఉపయోగించాలి: హెన్నా ప్యాక్‌ను జుట్టుకు అప్లై చేసే ముందు మీ జుట్టును శుభ్రం చేసుకోండి. నూనె లేదా క్రీమ్ లేకుండా జుట్టు పొడిగా ఉండాలి. చేతులకు గ్లోవ్స్ వేసుకొని, బ్రష్ లేదా చేతితో హెన్నా పేస్ట్‌ను జుట్టు కుదుళ్ల నుండి చివర్ల వరకు బాగా పట్టించండి. జుట్టు మొత్తానికి సమానంగా అప్లై చేయాలి. హెన్నా ప్యాక్‌ను కనీసం 2-3 గంటలు జుట్టుపై ఆరనివ్వండి. మీరు రంగును బట్టి సమయాన్ని పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. గోరువెచ్చని నీటితో హెన్నాను శుభ్రం చేసుకోండి. షాంపూ ఉపయోగించకుండా నీటితో మాత్రమే కడగాలి. హెన్నా రంగు పూర్తిగా జుట్టుకు పట్టడానికి 24 గంటలు పడుతుంది, కాబట్టి మరుసటి రోజు షాంపూతో తలస్నానం చేయవచ్చు. ఈ సహజ పదార్థాలను ఉపయోగించి తయారుచేసిన హెన్నా హెయిర్ ప్యాక్ మీ జుట్టుకు సహజమైన నలుపు రంగును , మెరుపును అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజమైన ఈ పద్ధతిని ప్రయత్నించడం మీ జుట్టు ఆరోగ్యానికి, అందానికి చాలా మంచిది. క్రమం తప్పకుండా ఈ హెన్నా ప్యాక్‌ను ఉపయోగించడం వల్ల, మీ జుట్టు ఆరోగ్యంగా, నల్లగా , మెరిసేలా ఉంటుంది.

## ఙచర్మ సౌందర్యాన్ని పెంచే కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలివే!




యవ్వనంగా ఉండాలని, అందంగా కనిపించాలని ఎవరు మాత్రం కోరుకోరు. ప్రతి ఒక్కరు చర్మ సౌందర్యంతో అందంగా ఉండాలని కోరుకుంటారు. అటువంటివారు చర్మ సౌందర్యానికి ఎటువంటి ఆహారాలు తీసుకోవాలో తెలుసుకోవాలి. మన చర్మం నివారింపును సంతరించుకోవాలంటే యవ్వనంగా కనిపించాలంటే చక్కని మెరుపును సొంతం చేసుకోవాలంటే కొల్లాజెన్ ఎంతో అవసరం. కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలు ఇది మన చర్మాన్ని వృద్ధాప్యం రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్యం రాకుండా అనేక సౌందర్య సాధనాలను మనం ఉపయోగిస్తాం కానీ వాటికంటే సమతుల్యమైన ఆహారం, కొల్లాజెన్ పోషకాలతో ఉన్న ఆహారం తీసుకోవడం ఎంతో మంచిది. అటువంటి ఆహారాలలో కొన్ని ఆహారాలను మనం తెలుసుకుందాం. %ూశ్రీంశీ =ఝుస% పాక్‌లో మారణహోమం: 20 మంది సైనికులు మృతి-ఇంటర్నెట్ బంద్? అవకాడో అవకాడో పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఈ పుష్కలంగా ఉంటాయి. అధిక సల్ఫర్, జింక్ కూడా ఉంటాయి. ఇది కొల్లాజన్ విచ్ఛిన్నతను నివారించడంలో సహాయపడుతుంది మన స్కిన్ టోన్ ను నిర్వహిస్తుంది ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. డ్రై ఫ్రూట్స్ బాదంపప్పు, వాల్నట్, జీడిపప్పు, అవిసె గింజలు, ఫ్రీ రాడికల్స్ తో పోరాడడానికి, కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో దోహదం చేస్తాయి. వీటిని నిత్యం మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే చర్మం ముడతలు రాకుండా ఉంటుంది. ఆకుకూరలు, బ్రోకలీ బచ్చలి కూర బ్రోకలీ వంటి క్లోరోఫిల్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల కొల్లాజెన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి చర్మం యొక్క స్థితిస్థాపకతను పెంచి ముడతలను నివారిస్తాయి. సిట్రస్ పండ్లు నిమ్మ, నారింజ, ద్రాక్ష వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రో కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో సహాయం చేస్తుంది. ఇది కొల్లాజెన్ గ్రహించే శరీర సామర్థ్యాన్ని మరింత పెంచుతుంది. టమాటాలు, గుడ్లు టమాటాలలో కూడా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది మన చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడుతుంది. కొల్లాజన్ ఉత్పత్తికి ప్రోత్సాహాన్ని అందించి రక్షిస్తుంది. అంతేకాదు కోడిగుడ్లలో కూడా సల్ఫర్, ప్రోలిన్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి మద్దతునిస్తాయి. మన చర్మ ఆరోగ్యాన్ని రక్షించడానికి దోహదం చేస్తాయి.

# మార్కెట్

## కొనుగోలుదారులకు షాక్.. పసిడి ధర మళ్లీ పెరిగింది..!

### తులం ఎంత పలుకుతుందంటే..?

పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ఇటీవల వరుసగా మూడురోజుల పాటు తగ్గుతూ వచ్చిన ధరలు మంగళవారం స్వల్పంగా పెరిగాయి. దేశ రాజధానిలో తులం బంగారం ధర రూ.88,790కి చేరింది. బంగారం ధరలను పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.40 పెరిగి తులానికి రూ.88,790కి పెరిగింది. ఇక 22 క్యారెట్స్ స్వర్ణం ధర సైతం రూ.40 పెరిగి రూ.80,390కి చేరింది. ఇక వెండి ధర రూ.350కి తగ్గి.. కిలో రూ.98,900కి చేరుకుంది. గ్లోబల్ మార్కెట్‌లో ఏప్రిల్ డెలివరీకి సంబంధించిన కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్స్‌కు 19.30 డాలర్లు పెరిగి 2,918.70కి చేరుకుంది. స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 0.82శాతం పెరిగి.. 2,912.43 డాలరకు చేరింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ.. డాలర్ ఇండెక్స్ బలహీనపడడంతో బంగారం ధరలు పెరిగాయన్నారు. యూఎస్‌లో సుంకాల ఆందోళనలు ఆర్థిక అనిశ్చితిని సూచిస్తున్నాయన్నారు. దాంతో సురక్షితమైన పెట్టుబడికావడంతో బంగారం కొనుగోళ్లు బలంగా ఉన్నాయన్నారు. ఈటీఎఫ్ ఇన్‌ఫ్లోలు బుల్లిష్ సెంటిమెంట్‌కు మద్దతునిచ్చాయి. ఆసియా మార్కెట్‌లో కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్ ఔన్స్‌కు 1.44శాతం పెరిగాయి. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. బులియన్ మార్కెట్ పెట్టుబడిదారులు ట్రంప్ సుంకాలను నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. సమీప భవిష్యత్‌లో సుంకాల యుద్ధం ఎలాంటి రూపాన్ని తీసుకుంటుందో అంచనా వేసేందుకు పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇక దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.80,200 ఉండగా.. 24 క్యారెట్స్ పసిడి రూ.87,490 పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్స్ పుత్తడి రూ.80,200 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.87,490కి చేరింది. తెలంగాణలోని హైదరాబాద్‌తో పాటు ఏపీలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక వెండి ధర కిలోకు రూ.1,07,000 పలుకుతున్నది.

# అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

### దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరి

### ఆర్థిక వ్యవస్థ పటిష్టంగానే ఉందని వైట్‌హౌజ్ ప్రకటన



న్యూయార్క్ : అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఓవైపు మారెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎస్అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది. వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నాయన్నారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయిస్ డేటా పేర్కొంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మార్పు దశలో ఉందని ఓ టీవీ షోలో అభివర్ణించారు. అదే సమయంలో ఆర్థిక మాంద్యం రాదని కచ్చితంగా చెప్పలేదు. యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తాను అలాంటి విషయాలను ఊహించడాన్ని కూడా ఇష్టపడనని చెప్పారు. ఇప్పుడు తమ ప్రభుత్వం చాలా పెద్దపని చేపట్టిందని.. ఈ క్రమంలో మార్పు దశ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందనే సంకేతాలున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది.

# ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

## వారికి చెక్ పెట్టాలంటే బిఆర్ఎస్ గెలవాలి

## కారు-బుల్డోజర్ ఫైట్‌లో మనదే గెలుపు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్13 :బుల్డోజర్ పాలనను అడ్డుకోవడానికి కారుకు ఓటేయాలని కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో మన గెలుపు ఖాయం, మెజార్టీ తెచ్చుకోవడమే మన చేతుల్లో ఉందని తాజాగా జరిగిన సభలో ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల రోజులు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు చెప్పాలని.. కారు, బుల్డోజర్ మధ్య యుద్ధం జరుగుతుందని, రాష్ట్రం అంతా జూబ్లీహిల్స్ వైపు చూస్తోందని ఆయన అన్నారు. అలాగే అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని రేవంత్ రెడ్డి ఒక కాగితం ఇచ్చాడు. కానీ, కోర్టు కేసులో ఉన్న అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ రావడం అసాధ్యం అన్న విషయం రేవంత్‌కే తెలుసునని ఎద్దేవా చేశారు. ఇది కేవలం ఓట్ల కోసమే చేస్తున్న రాజకీయ నాటకమని, గెలవలేక పక్క దారులు పడుతున్నారని ఆయంబ విమర్శలు గుప్పించారు. ఒక్క ఇంట్లోనే 40 దొంగ ఓట్లు రాయించుకున్నారని విమర్శించారు. గత ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంపై ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆ కుటుంబం అనాథ కాదు. ఆ కుటుంబానికి మేమందరం అండగా ఉన్నాం. ఈరోజు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం జూబ్లీహిల్స్‌లో వారికి బలం ఇవ్వడానికి వచ్చాం అని అన్నారు. ఇక జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని.. ప్రజలు మన దిక్కు ఉన్నారని, నిజం మన దిక్కు ఉంది, ధర్మం మన దిక్కు ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసం చేసినందుకు ప్రజలు స్వయంగా సమాధానం చెబుతారని.. మోసపోయిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఈసారి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల రోజులు ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి నిజం చెప్పాలని.. జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరడం మనందరి లక్ష్యం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పెద్దలు ముసలమ్మలకు, ముసలయ్యలకు నెలకు రూ.4000 ఇస్తామని చెప్పారు. ఇప్పుడు 24 నెలలు గడిచాయి.. ఒక్క పైసా ఇచ్చారా? బాకీ మొత్తం రూ.48,000 అయ్యింది. అలాగే 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీ కూడా నెరవేర్చలేదు. నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం అన్నీ మాటలకే పరిమితం అయ్యాయని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాకీల లెక్కను ప్రజల ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి ముసలమ్మకు రూ.48,000, ప్రతి మహిళకు రూ.50,000 బాకీ ఉన్నదని బాకీ కార్డుతో చెప్పాలి. ఈ సారి కాంగ్రెస్ మోసానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు.

----

## పోలీస్ శాఖను మూసేయడం మంచిది

### ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోతే ఎలా

### పరకామణి విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం

అమరావతి,అక్టోబర్13 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖను మూసివేయడం మేలని ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో డీజీపీ, పోలీసు శాఖ నిద్రపోతోందని.. పోలీసు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ప్రశ్నించింది. తిరుపతి పరకామణి కేసు విచారణ సందర్భంగా పోలీసు శాఖ పనితీరుపై హైకోర్టు ఆగ్రహించిందది. రికార్డులు సీజ్ చేయమని సెప్టెంబర్ 19వ తేదీన ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించింది. సీఐడీలో ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరా..? అని నిలదీసింది. నిబద్ధత ఉంటే ఐజీ స్థాయి అధికారిని నియమించి రికార్డులు సీజ్ చేయమని డీజీపీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చేవారని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తులో కీలకమైన రికార్డులను సీజ్ చేయడంలో డీజీపీ విఫలం అయ్యారన్ని ÷ర్ అయింది ఏపీ హై కోర్టు. ఆధారాలను తారుమారు చేసేందుకు వీలుగా తప్పు చేసిన వారికి పోలీసులు సహకరించారని ఆరోపించింది. పోలీసు శాఖ చర్యలే ఈ కేసులో ఎంత నిజాయితీగా వ్యవహరించాయో చెబుతున్నాయని ఎద్దేవా చేసింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ అక్టోబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. పరకామణిలో అక్రమాలపై ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఏపీ హైకోర్టు.

## సోషల్ మీడిలో రక్షణశాఖ ఫోటోలు

### కాంట్రాక్ట్ వర్కర్ రవి అరెస్ట్

అనకాపల్లి,అక్టోబర్13 : రక్షణశాఖకు సంబంధించిన ఫోటోలు గానీ వీడియోలు గానీ బయట పెట్టడం నేరం. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటారు. అనకాపల్లికి చెందిన ఓ వ్యక్తి రక్షణశాఖకు సంబంధించిన కొన్ని ఫోటోలు, వీడియోలు ఏకంగా సోషల్ మీడియాలో పెడుతున్నాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురంకు చెందిన బి రవి(36) ఐటిఐ పూర్తి చేసి డాక్ యార్డ్ షిప్ బిల్డింగ్ వద్ద కాంట్రాక్టర్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. సబ్ మెరైన్, యుద్ధ నౌకలు, తూర్పు నావిక దళానికి చెందిన ఫోటోలను వెబ్ సైట్ లో పెడుతున్నాడు. నేవి ఇంటెలిజెన్స్ అధికారులకు ఈ విషయం తెలిసింది. దీంతో రవిని వాళ్లు అదుపులోకి తీసుకున్నారు. రవిని మల్కాపురం పోలీసులుకు నావెల్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్పగించారు. మల్కాపురం సిఐ గొల గాని అప్పారావు ఈ కేసును విచారిస్తున్నారు. పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ తర్వాత రక్షణ శాఖ విషయంపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. మన దేశ రక్షణ వ్యవస్థ ఇన్ఫర్మేషన్ ను పాకిస్థాన్ కు తెలియజేస్తున్న చాలా మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను ఇప్పటికే అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టొద్దని ఇప్పటికే ప్రభుత్వం చెబుతున్నా కొందరు ఇలాంటి పనులతో కటకటాల పాలవుతున్నారు.

## శాంతి ఒప్పందంలో బందీల విడుదల

### స్వాగతించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,అక్టోబర్13 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా సజీవంగా ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేయడాన్ని ప్రధాని మోదీ స్వాగతించారు. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్లకు పైగా హమాస్ చెరలో ఉన్న బందీల విడుదలను స్వాగతిస్తున్నాం. బందీల స్వేచ్ఛ.. సంబంధిత కుటుంబాల ధైర్యానికి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్థిరమైన శాంతి ప్రయత్నాలకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దృఢ సంకల్పానికి గుర్తింపుగా నిలుస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నాం' అని పేర్కొంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ట్రంప్ ప్రతిపాదిత శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్‌లు ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ క్రమంలోనే నేడు 20 మంది సజీవ బందీలను హమాస్ అప్పగించింది. 28మంది ఇజ్రాయెల్ పౌరుల మృతదేహాలను కూడా త్వరలోనే అప్పగించనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది.

## టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్

### ప్రధాని రాక ఏర్పాట్లను పరిశీలించి మంత్రి భరత్

కర్నూల్,అక్టోబర్13 : టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారని మంత్రి టీజీ భరత్ తెలిపారు. అనంతపూర్, కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. శ్రీశైలంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం కానుందని చెప్పారు. ప్రధాని మోదీ వస్తున్నందున చాలా అంచనాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాటి రాజధాని కర్నూలుపై ప్రధాని మోదీకి అవగాహన ఉంటుందని చెప్పారు. కర్నూలుకి మోదీ వరం ఇస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చాలా మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి టీజీ భరత్ కోరారు. ప్రధాని మోదీ రాక కోసం కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కడపలో మహానాడు.. అనంతపురంలో సూపర్ సిక్స్ సభలు సక్సెస్ అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. కర్నూలును డ్రోన్ హబ్‌గా కూటమి ప్రభుత్వం మార్చనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమాంతర అభివృద్ధి జరగాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని వివరించారు. కూటమి సర్కారు అన్ని జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వీరంతా ప్రధాని రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించారు. 16న ప్రధాని పర్యటించే ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు.

## లిక్కర్ మాఫియా డాన్ జగన్

### మాఫియాను అరికట్టే యత్నంలో ప్రభుత్వం

### మంత్రి నిమ్మల రామానాయుడు

కర్నూలు,అక్టోబర్13 : ఏపీలో లిక్కర్ మాఫియాను పెంచి పోషించింది జగనే అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాఫియాను అరికట్టే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కర్నూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సక్సెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోదీ పర్యటన కోసం రాయలసీమ ప్రజలు ఎదురు చూస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జీఎస్టీలో మార్పులు చేయడం వల్ల పేద మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 20 నుంచి 40 వేలు ఆదా అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం మీద దాదాపుగా 8 వేల కోట్ల రూపాయల వరకు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. దేశ చరిత్రలో ఎప్పుడు ధరలు పెరగడం చూశాం. జీఎస్టీ సంస్కరణ వల్ల ధరలు తగ్గడం కూటమి ప్రభుత్వంలోనే చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీలో మార్పుల వల్ల మందులు, దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాల ధరలు భారీగా తగ్గాయని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు గుండెకాయ అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రాజెక్టును గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అతి తక్కువ సమయంలో హంద్రీనీవా ప్రాజెక్ట్ కాలువను విస్తరణ పనులు చేపట్టి, చివరి ఆయకట్టుకు నీరు అందించిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మంత్రి నిమ్మల కొనియాడారు. వైసీపీ అబద్ధాలను నమ్ముకొని మనుగడ సాగిస్తోందని ఆరోపించారు. నాసిరకం మద్యానికి ఆద్యుడు మాజీ సీఎం జగనే అని విమర్శించారు. మొలకలచెరువులో నకిలీ మద్యం స్కామ్ బయట పెట్టిందే కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు. ఇందులో సొంత పార్టీ నాయకుల ప్రమేయం ఉందని వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఇది తమ చిత్తశుద్ధి అని ధీమా వ్యక్తం చేశారు. సిట్ విచారణలో అన్ని విషయాలు త్వరలోనే బయటపడతాయని ఆయన అన్నారు.

## మంథనిలో ఎటిసి కేంద్రం ఏర్పాటు

### రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రం,సామాజిక భవన నిర్మాణం

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

పెద్దపల్లి,అక్టోబర్13 : రాబోయే విద్యా సంవత్సరం నుంచి మంథనిలో ఏటీసీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంథని ప్రాంతాన్ని సరస్వతి నిలయంగా అభివృద్ధి చేస్తానని శ్రీధర్ బాబు అన్నారు. మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథనిలో రూ.45 కోట్ల వ్యయంతో నూతన ఏటీసీ కేంద్రం, సామాజిక భవనాల నిర్మాణాలకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా ఆధునీకీకరణ చేశామన్నారు. ఏటీసీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అభిస్తాయని, ఇటీవలే కాటారంలో రూ.35 కోట్లతో ఏటీసీని ప్రారంభించమన్నారు. రామగిరి, కమాన్పూర్, ముత్తారం, మంథని మండలాలకు చెందిన 87 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 38 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

# నకిలీ మద్యం సూత్రధారి జోగి రమేశ్

### ఆయన కనుసన్నల్లోనే మద్యం తయారీ

### తంబళ్లపల్లిలో మద్యంతో బాబుపై బురదజల్లే యత్నం

### తనను ఆస్ట్రేలియాకు పంపి ..లీకులిచ్చిన జోగి

### నిందితుడు జనార్ధన్ రావు సంచలన వీడియో విడుదల

విజయవాడ,అక్టోబర్13 : నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్దన్‌రావు సంచలన విషయాలు బయటపెట్టాడు. వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని పేర్కొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో తయారీ ఆపేసినట్లు వివరించాడు. ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నాం. జోగి రమేశ్ ఆదేశాలతో తంబళ్లపల్లిలో తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లి అయితే చంద్రబాబుపై బురద జల్లోచ్చని జోగిరమేశ్ చెప్పారని జనార్దన్ రావు తెలిపాడు.ఏపీ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న అద్దేపల్లి జనార్దన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు . వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యం తయారీ చేసినట్టు ఆయన చెప్పారు. అయితే, ఏపీలో ప్రభుత్వం మారగానే నకిలీ మద్యం తయారీ నిలిపివేశామని జనార్దన్ రావు చెప్పుకొచ్చారు. నకిలీ మద్యం తయారీ వెనుక జరిగిన అన్ని విషయాల్నీ జనార్దన్‌రావు ఒక వీడియో రూపంలో వెల్లడించారు. ఇప్పుడు ఈ వీడియో రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జోగి రమేష్ మళ్ళీ నకిలీ మద్యం తయారు చేయమన్నారని జనార్దన్ రావు వెల్లడించారు. 'కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే కుట్రతో.. మళ్ళీ నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాలని జోగి రమేష్ నాతో చెప్పారు. ఇబ్రహీంపట్నంలో పెట్టాలి అనుకున్నా కానీ, జోగి రమేష్ ఆదేశాలతో.. తంబళ్లప్లలె నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ మొదలుపెట్టాం. తంబళ్లప్లలె నుంచి ప్రారంభిస్తే ప్రభుత్వంపై బురద జల్లొచ్చని జోగి రమేష్ అన్నారు. రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి అన్ని యంత్రాలు తీసుకొచ్చాం. ఆర్థిక ఇబ్బందులు నుంచి బయట పడేస్తానని జోగి రమేష్ నాకు హామీ ఇచ్చారు. అంతా రెడీ అయ్యాక నన్ను ఆఫ్రికాలో ఉన్న ఫ్రెండ్ దగ్గరకు పంపారు. జోగి రమేష్ తన మనుషుల ద్వారా లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్ర చేశాడు.' అని జనార్థన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు. అంతేకాదు, 'టీడీపీ నుంచి సస్పెండ్ చేయడంతో జోగి రమేష్ మరో ప్లాన్ వేశారు. ఇబ్రహీంపట్నంలో కూడా రైడ్ చేయిద్దాం సరుకు తీసుకొచ్చి పెట్టు అని అన్నారు. జోగి రమేష్ చెప్పినట్టే లీక్ ఇచ్చి రైడ్ చేయించారు, సాక్షి మీడియా కూడా ముందే ఉంది. అనుకున్నది జరిగింది.. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. నువ్వు ఇక్కడకు రావాల్సిన అవసరం లేదని జోగి రమేష్ అన్నారు. అంతా చూసుకుంటా బెయిల్ ఇప్పిస్తానని చెప్పి జోగి రమేష్ హ్యాండ్ ఇచ్చాడు. నా తమ్ముడిని కూడా నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ ఇరికించాడు. జై చంద్రారెడ్డికి నకిలీ మద్యంతో అసలు సంబంధం లేదని జనార్దన్ రావు చెప్పారు.

## నోటీసులకు సమాధానం ఇచ్చిన పేర్నినాని

### పోలీసుల చర్యతో దిగివచ్చిన వైకాపా నేత

మచిలీపట్నం,అక్టోబర్13 : మచిలీపట్నం పోలీసులు యాక్షన్ చేపట్టడంతో మాజీ మంత్రి పేర్ని నాని దిగొచ్చారు. ఈ క్రమంలో పేర్ని నానితో సహా మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కి క్యూ కట్టారు వైసీపీ నేతలు . ఇటీవల మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వద్ద అనుమతులు లేకుండా ధర్నా చేశారు వైసీపీ నేతలు. ఈ క్రమంలో పోలీసుల అనుమతి లేకుండా ఆందోళన చేయడంతో 400 మంది వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. సుమారు 100 మందికి 41ఏ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం ఇవ్వకుండా మొన్నటి వరకు పోలీసులతో దోబూచులాడారు ఆ పార్టీ నేతలు. రెండు రోజుల క్రితం వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న అరెస్ట్‌తో వైసీపీ నేతలు అలర్ట్ అయ్యారు. పేర్ని నానితో సహా పోలీస్ స్టేషన్‌కి వచ్చి నోటీసులకు సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు.

## ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో చిరుత సంచారం

తిరుపతి,అక్టోబర్13 : నగరంలో ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. రాత్రి హాస్టల్ వద్ద విద్యార్థులకు చిరుత కన్పించడంతో సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. చిరుతను చూసిన విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ మేరకు సమాచారం అందుకున్న అధికారులు యూనివర్సిటీకి చేరుకుని చిరుత ఆనవాలను గుర్తించారు. తాజాగా ఇటీవల ఎస్వీయూ ఏడీ బిల్డింగ్ వెనుక అటవీ శాఖ అధికారులు చిరుతను బంధించిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత మళ్లీ యూనివర్సిటీల్లో చిరుత సంచారంపై ఒక్కసారిగా ఆందోళన చెలరేగింది. ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో వర్సిటీల పరిసరాల్లో చిరుతలు తిరుగుతున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వాటిని బంధించేందుకు 5 బోన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అటవీశాఖ తెలిపారు. చిరుత సంచారం నేపథ్యంలో విద్యార్థులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## వెంకటేశ్ నాయుడి ఫోన్ గుట్టు

### తెరిచేందుకు ఎసిబి కోర్టు అనుమతి

విజయవాడ,అక్టోబర్13 : మద్యం ముడుపుల కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరిచేందుకు ఏసీబీ కోర్టు పోలీసులకు అనుమతిచ్చింది. ఫోన్ తెరిచేందుకు అనుమతించాలని కేసు విచారణ చేస్తున్న సిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన విజయవాడ ఏసీబీ కోర్టు ఫోన్ తెరిచేందుకు అనుమతిచ్చింది. ప్రస్తుతం విజయవాడ జైలులో వెంకటేశ్ నాయుడు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వెంకటేశ్‌నాయుడు ప్రధాన అనుచరుడు. ఎఫ్ఎస్ఎల్‌లో మంగళవారం వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరవనున్నారు. దీంటలో అనేక వివరాలు, కాంటాక్ట్స్ బయటకు వచ్చే అవకాశం ఉంది.

## ఐపిఎస్ సంజయ్‌కు మరోమారు నిరాశ

### బెయిల్ ఇచ్చేందుకు ఎసిబి కోర్టు నిరాకరణ

విజయవాడ,అక్టోబర్13 : ఐపీఎస్ సంజయ్ కుమార్‌కు ఏసీబీ కోర్టులో నిరాశ ఎదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో గతంలో సంజయ్‌పై కేసు నమోదైంది. సంజయ్ అగ్నిమాపకశాఖ డీజీ, సీఐడీ ఏడీజీగా పనిచేసినప్పుడు రూ.1.5 కోట్ల మేర ప్రభుత్వ నిధులు దుర్వినియోగమయ్యాయని విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

## చిరుత దాడిలో చిన్నారి మృతి

### వలవేసి చిరును పట్టేసిన అధికారులు

పుణె,అక్టోబర్13 : పొలంలో పని చేస్తున్న తాతకు తాగునీరు తీసుకెళ్తున్న ఐదేళ్ల చిన్నారిపై చిరుత పులి దాడి చేసింది. ఈ ఘటన మహారాష్ట్రలోని పుణెలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పింపార్ఖేడ్ గ్రామంలో ఆదివారం తమ ఇంటి సమీపంలోని పొలంలో పని చేస్తున్న తాతకు మంచినీళ్లు ఇవ్వడానికి శివన్య శైలేష్ బొంబే అనే ఐదేళ్ల చిన్నారి వెళ్లింది. ఆ సమయంలో అక్కడే నక్కిఉన్న చిరుతపులి ఒక్కసారిగా చిన్నారిపై దాడి చేసి పొలాల్లోకి ఈడ్చుకుపోయింది. దీన్ని గమనించిన అక్కడే పనిచేస్తున్న కొందరు వ్యక్తులు కర్రలతో చిరుతను తరమడంతో కొద్ది దూరంలో చిన్నారిని వదిలి వెళ్లిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించినా చిన్నారి మెడకు తీవ్ర గాయాలవడంతో ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చిరుతపులిని గుర్తించడానికి కెమెరా ట్రాప్‌లను, థర్మల్ డ్రోన్‌లను ఉపయోగించామని.. 10 బోన్లు ఏర్పాటుచేశామని ఫారెస్ట్ డివిజన్ అధికారి పేర్కొన్నారు.




# ఆనంద్ దేవరకొండ.. తక్షకుడు

బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్‌దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ప్లిక్స్ ఒరిజినల్ సీరిస్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్షి గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి. థియేటర్‌తో పాటు ఓటీటీలో విడుదలైన సినిమాలు కూడా ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే. ఓటీటీ ట్రెండ్‌ను ఫాలో అవుతూ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఇలా యాక్షన్ ఫిల్మ్‌తో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'తక్షకుడు'. నెట్‌ప్లిక్స్ వేదికగా విడుదల కానుంది. వినోద్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్థులు..' అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.




# హిందీలో రీమేక్ కానున్న సంక్రాంతికి వస్తున్నాం

తెలుగు బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పుడు బాలీవుడ్‌లో రీమేక్ కానుందంటూ నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో అనీల్ రావిపూడి తెరకెక్కించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం గత సంక్రాంతి 2025 సందర్భంగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది . దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ క్రమంలో చిత్రాన్ని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు. బాలీవుడ్ రీమేక్ స్టార్ అక్షయ్ కుమార్‌తో సంప్రదింపులు కూడా చేస్తున్నట్టు టాక్ నడుస్తుంది. అక్షయ్ కుమార్ ఇప్పటికే 'భూల్ భులయ్యా 2', 'రౌడీ రాఠోర్', 'లక్ష్మి' వంటి దక్షిణాది రీమేక్‌లతో హిట్ ట్రాక్‌లో ఉన్నారు. అయితే ఇటీవల వరుస ఎ÷–లాపులతో అక్షయ్ కుమార్ కెరీర్ ఒడిదుడుకుల్లో సాగుతోంది. ఈ సమయంలో ఆయన మళ్లీ సౌత్ ఇండస్ట్రీ సూపర్ హిట్ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి కథను ఎంచుకుంటే సేఫ్ జోన్‌లో పడతాడని విశ్లేషకులు కూడా అంటున్నారు. బాలీవుడ్ ట్రేడ్ వర్గాల ప్రకారం, దిల్ రాజు ప్రస్తుతం ఈ సినిమాను హిందీలో నిర్మించేందుకు బాలీవుడ్ మేకర్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం . వెంకటేష్ చేసిన పాత్రకు అక్షయ్ కుమార్ సరైన ఎంపిక అని చాలా మంది భావిస్తున్నారు. తెలుగులో ఈ సినిమా విజయానికి కథ కంటే కూడా వెంకటేష్ టైమింగ్, కామెడీ టచ్, అనిల్ రావిపూడి మేకింగ్ ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే బాలీవుడ్ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కథ, స్క్రీన్‌ప్లేలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటివి లేకపోతే , ఈ సినిమా డిజాస్టర్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# డిజైనర్ మనీశ్ మల్హోత్రా ఇంట్లో దీపావళి వేడుకలు

## సినీ ప్రముఖులతో పాటు నీతా అంబానీ హాజరు

భారతీయులు అత్యంత ఘనంగా జరుపుకునే పండగల్లో దీపావళి ఒకటి. ప్రస్తుతం ఈ పండగకి వారం రోజులే సమయం ఉండటంతో దేశవ్యాప్తంగా సంబరాలు మొదలయ్యాయి. ప్రజలు తమ ఇళ్లను అందంగా అలంకరించుకోవడం ప్రారంభించేశారు. వెలుగుల పండగను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో జరుపుకునేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఇక బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపావళి సందడి వారం ముందే వచ్చేసింది. తారలు పార్టీలంటూ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తన ఇంట్లో.. స్నేహితులు, కుటుంబ సభ్యులకు దివాళి పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి పలువురు బీటౌన్ తారలు హాజరై సందడి చేశారు. కరీనా కపూర్ , హేమ మాలినీ, జెనీలియా, కరణ్ జోహార్, రేఖ, ప్రీతి జింటా, అనన్య పాండే, కృతి సనన్, కాజోల్, అదితిరావ్ హైదరి, వాణీ కపూర్, సోనాక్షి సిన్హా, జహీర్ ఇక్బాల్, మలైకా అరోరా, సారా అలీఖాన్, ఖుషీ కపూర్, సుహానా ఖాన్ తదితరులు పార్టీకి హాజరయ్యారు. భారత్‌లోనే అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ కుటుంబం కూడా ఈ పార్టీలో మెరిసింది. నీతా అంబానీ, రాధిక మర్చంట్ దివాళీ పార్టీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక దుస్తుల్లో అందరినీ ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.







# ఒక్క ముద్దు సన్నివేశం లేదు

## తెలుసుకదా ట్రైలర్ విడుదలలో సిద్ధూ

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకు ఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు. ఎప్పుడూ ఇద్దరు హీరోయిన్లతో మూవీ చేస్తున్నారని ఎందుకని అడిగితే...నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణ అండ్ హిజ్ లేడీ'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిల్లు స్క్వేర్'లో అతిథి పాత్రలో మరో హీరోయిన్ ఉన్నారంతే. లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే తెరకెక్కించారు. ఇందులో ముద్దు సన్నివేశాలు లేవు. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది ఫ్యామిలీ మూవీ. ఇద్దరు హీరోయిన్లు, దర్శకురాలు, నిర్మాత.. అందరూ మహిళలే.. వాళ్లందరితో వర్క్ చేయడం సరదాగా అనిపించింది. రాశీ ఖన్నా అయితే క్లైమాక్స్‌లో నేను చేయను అని 40 నిమిషాలు సెట్ నుంచి వెళ్లిపోయింది. 'నా బాయ్‌ఫ్రెండ్ ఇలా చేస్తే నేను అంగీకరించను' అని పక్కకి వెళ్లి కూర్చొంది. ఇది కేవలం పాత్ర అని చెప్పి తీసుకొచ్చాను. సెట్‌లో 16 మంది మహిళలు ఉండేవారు. వాళ్లందరిలో నేను ఒక్కడినే ఉండేవాడిని. ఇకపోతే సినిమా అన్నాక.. డబ్బులు వస్తుంటాయి, పోతుంటాయి.. నాకు రికవరీ అనేది ఎమోషనల్‌గా కావాలి. ఫైనాన్షియల్‌గా కాదు.

# రామాయణ సినీ పరిశ్రమను మలుపు తిప్పుతుంది

బాలీవుడ్‌లో తెరకెక్కుతోన్న 'రామాయణ' ఇండస్ట్రీని ఒక మలుపు తిప్పుతుందని దర్శకుడు అశ్విన్ కుమార్ విశ్వాసంగా ఉన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'మహావతార్: నరసింహ' జులై 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మైథలాజికల్ సినిమాల గురించి మాట్లాడారు. ఆదిపురుష్' వైఫల్యానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. దీన్ని నేను ఇప్పుడు మళ్లీ వివరించలేను. అయితే దానినుంచి ఇండస్ట్రీ ఎన్నో పాఠాలు నేర్చుకుంది. అదే ముగింపు కాదు. ఇలాంటి గొప్ప కథలను ఎన్నిసార్లు రూపొందించినా ప్రేక్షకులు ఆసక్తిగానే చూస్తారు. ఇప్పుడు ఇదే కథపై బాలీవుడ్‌లో రామాయణ వస్తుంది. అందరి ఆశలు ఈ చిత్రం పైనే ఉన్నాయి. 'మహావతార్: నరసింహ' ముఖ్య ఉద్దేశం అదే. ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పంచుతుంది. పురాణాల ఆధారంగా తెరకెక్కించే కథలకు త్వరలోనే డిమాండ్ ఏర్పడనుంది' అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా ఏడు సినిమాలను అందించనున్న విషయం తెలిసిందే. విష్ణుమూర్తి పది అవతారాలపై సినిమాలను నిర్మించనుంది. దీనిలో భాగంగానే రానున్న మొదటి చిత్రమే 'మహావతార్: నరసింహ'. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ విడుదల కానుంది.




# పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్

'ఉప్పెన'తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయనగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు– సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ– జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ– ఇచ్చిన ఆమె, వెంటనే రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక 'పెద్ది' కోసం రామ్ చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు.. ఇటీ–వల ఆయన జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com